


ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్..
40 నిమిషాల పాటు సంభాషణ

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



అమరావతిని చంద్రావతి అంటున్నారు..
కాంగ్రెస్ నేత చింతామోహన్ ఎద్దేవా

పచురణ: కర్నూలు,ఆంద్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 48 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, బుధవారం 15-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## టీటీడీ లో ఖాళీ గోనె సంచుల సేకరణకు ఈ టెండర్ల ఆహ్వానం..!



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మరో కీలక టెండర్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. శ్రీవారి ఆలయం మరియు అనుబంధ దేవాలయాలలో వినియోగించిన ఖాళీ గోనె సంచుల సేకరణకు సంబంధించి ఆసక్తి గల వ్యక్తులు, సంస్థల నుండి ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది వ్యాపార అవకాశాల కోసం ఎదురుచూస్తున్న వారికి మంచి అవకాశం కావడం విశేషం. ఈ టెండర్ 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31 వరకు అమల్లో ఉండగా, ఈ కాలంలో ఆలయాల్లో వినియోగించిన గోనె సంచుల సేకరణ బాధ్యత టెండర్ ద్వారా ఎంపికైన వారికి అప్పగించబడుతుంది. పెద్ద ఎత్తున వినియోగం ఉండే తిరుమల ఆలయాల్లో ఈ టెండర్‌కు మంచి ప్రాధాన్యం ఉంది. టెండర్ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుంది. పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలి. ఇందుకోసం రూ.75,000/- మొత్తాన్ని ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (జువీణ)గా చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుల సమర్పణకు - మిగతా 2 లో

## కూతురిని గుర్తుచేసుకుని సింగర్ చిత్ర భావోద్వేగం

- ⌘ గుండెను పిండేసేలా పోస్ట్
- ⌘ దివంగత కుమార్తెను గుర్తుచేసుకుని సింగర్ చిత్ర భావోద్వేగ పోస్ట్
- ⌘ 'మళ్లీ కలిసే వరకు నా గుండెల్లోనే ఉంటావు' అంటూ కుమార్తె ఫొటో షేర్ చేసిన గాయని
- ⌘ చిత్ర ఏకైక కుమార్తె నందన 2011లో దుబాయ్‌లో ప్రమాదవశాత్తు మరణం
- ⌘ సంగీతం, ఆధ్యాత్మికతతో ఆ బాధ నుంచి కోలుకున్నానని వెల్లడి
- ⌘ వ్యక్తిగత విషాదం ఉన్నా సంగీత ప్రస్థానాన్ని కొనసాగించిన చిత్ర



ప్రముఖ నేపథ్య గాయని కె.ఎస్. చిత్ర తన దివంగత కుమార్తెను గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో పంచుకున్న ఒక పోస్ట్ అందరినీ కదిలిస్తోంది. కుమార్తె నందన అందమైన ఫొటోను షేర్ చేస్తూ ఆమె పెట్టిన భావోద్వేగ సందేశం అభిమానుల హృదయాలను బరువెక్కిస్తోంది. "నువ్వు ఇప్పుడు - మిగతా 2 లో

## క్వాంటం రంగంలో ఏపీ సరికొత్త అధ్యాయం



- దేశంలోనే తొలి రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- అమరావతిలో క్వాంటం నవశకం
- తొలి టెస్ట్ బెడ్స్‌ను ప్రారంభించిన చంద్రబాబు
- ఎస్ఆర్ఎం వర్సిటీ, మేధా టవర్స్‌లో రెండు టెస్ట్ బెడ్స్ ఏర్పాటు
- క్వాంటం హార్డ్‌వేర్‌ను పరీక్షించి, సర్టిఫై చేసే సామర్థ్యం సాధించిన ఏపీ
- ఈ సదుపాయం కలిగిన తొలి రాష్ట్రంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్

క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశంలోనే తొలిసారిగా - మిగతా 2 లో

## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర



- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమం
- ఉండవల్లిలో యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- కసి, పట్టుదలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని విద్యార్థులకు ఉద్బోధ
- సమాజంలో మార్పు కోసం ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్న మంత్రి

కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఎదురయ్యే సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని - మిగతా 2 లో

# ఏపీలో డీలిమిటేషన్ పై విస్తృత చర్చ..

- పెరిగే స్థానాలతో ఏ రాజకీయపార్టీకి లాభిస్తాయి?
- ఆంధ్రప్రదేశ్ లో రాజకీయంగా భౌగోళిక మార్పులు చోటుచేసుకోబోతున్నాయి.
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో చట్టసభల్లో సీట్ల సంఖ్యపెరగబోతున్నాయి.
- దీంతో ఎవరు లాభపడబోతున్నారే విషయా.నికొస్తే..
- అలాగే లోక్ సభ నియోజకవర్గాలు 25 నుంచి 38కి పెరిగనున్నాయి



2026లో తలపెట్టబోతున్న జనగణన, మహిళా రిజర్వేషన్లతోపాటు అసెంబ్లీ నియోజకవర్గాలు, లోక్ సభ నియోజకవర్గాలు గణనీయంగా పెరగబోతున్నాయి. ఏపీలో డీలిమిటేషన్ పై విస్తృత చర్చ.. పెరిగే స్థానాలతో ఏ రాజకీయపార్టీకి లాభిస్తాయి? కేంద్ర ప్రభుత్వం ఈనెల 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి రెడీ అవుతుంది. ఈ సమావేశాల్లోనే నియోజకవర్గాల పునర్విభజనతో పాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఆమోదం తెలపనుంది. డీలిమిటేషన్ తర్వాత

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

- దెహ్రాదూన్? పర్యటనలో ప్రధాని మోదీ
- దిల్లీ, దెహ్రాదూన్ ఎకనామిక్ కారిడార్ ప్రారంభం
- హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళా సందర్భంగా ఉత్తరాఖండ్‌ను శుభ్రంగా ఉంచాలని పిలుపు



డాక్టర్ బీఆర్అంబేద్కర్ ఆశయాల మేరకు రాజ్యాంగ గౌరవాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత దేశవ్యాప్తంగా రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలించిందని కొనియాడారు.

## ఇరాన్ అమెరికా యుద్ధం ఎఫెక్ట్, భారత్ సహా వివిధ దేశాల్లో పేదరికంలోకి 88 లక్షలమంది



- పశ్చిమాసియా యుద్ధం ప్రభావం భారత్‌పై ఉంటుందని ఐక్యరాజ్యసమితి నివేదిక
- భారత్‌లో 25 లక్షల మంది పేదరికంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరిక
- ఈ యుద్ధం ప్రభావం చైనాపై కూడా ఉంటుందని వెల్లడి

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావం భారతదేశంపై పడుతోంది. ఈ యుద్ధం కారణంగా దేశంలోని 25 లక్షల మంది ప్రజలు పేదరికంలో - మిగతా 2 లో



## షారుఖ్ ఖాన్ డైలాగ్ తో అమెరికాకు ఇరాన్ వార్నింగ్

వీడియో ఇదిగో!

- ★ ఇరాన్ నౌకా దళాన్ని నాశనం చేశామని ట్రంప్ ప్రకటన
- ★ జస్ట్ ట్రైలర్ మాత్రమే చూశారు.. సినిమా ముందుందన్న ఇరాన్
- ★ పిక్చర్ అభి బాకీ హై అంటూ తమ యుద్ధ నౌకల వీడియో రిలీజ్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇరాన్ సినిమా స్టైల్‌లో గట్టి కౌంటర్ ఇచ్చింది. తమ దాడుల్లో ఇరాన్ నౌకాదళం దాదాపు అంతమైపోయిందన్న ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ సినిమాలోని 'పిక్చర్ అభీ బాకీ హై' (అసలు సినిమా ముందుంది) అనే డైలాగ్‌తో హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం డొనాల్డ్ ట్రంప్ సోషల్ - మిగతా 2 లో

## అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు వివరణ



- కార్యకర్తలను బెదిరిస్తే అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- కార్యకర్తలకు ధైర్యం చెప్పేందుకే అలా మాట్లాడారన్న శ్రీధర్ బాబు
- చట్టాన్ని అతిక్రమించే ఉద్దేశం ఎవరికీ లేదని వ్యాఖ్య

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ - మిగతా 2 లో

## నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శ
- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి

## తెలంగాణలో మండుతున్న ఎండలు

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత



తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో

## నన్ను కూడా ఇరికించాలని చాలా ట్రై చేశారు

వాళ్ల వల్ల కాలేదు: జగ్గారెడ్డి



రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతల వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్ బీజేపీ నేతల వ్యాఖ్యలకు విలువ లేదని మండిపాటు అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న సీఎంను టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ

# అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే

**మొదటిపేజీ తరువాయి** – ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారం రేపాయి. మంథనిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే "అడ్డంగా నరుకుతాం" అంటూ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ వివాదంపై స్పందిస్తూ వివరణ ఇచ్చారు. రాజ్ ఠాకూర్ శాంతిని కోరుకునే వ్యక్తి అని, ప్రస్తుతం కాంగ్రెస్ కార్యకర్తలను చాలా మంది బెదిరిస్తుండటంతో వారికి ధైర్యం చెప్పే క్రమంలోనే ఆయన ఆవేశంగా మాట్లాడారని మంత్రి సమర్థించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కార్యకర్తలు తమ బాధలు చెప్పుకున్నప్పుడు వారిలో భరోసా నింపేందుకు అలా స్పందించాల్సి వచ్చిందని తెలిపారు. శాంతికి విఘాతం కలిగించే ఆలోచనలు ఎవరు చేసినా తమ ప్రభుత్వం ఖండిస్తుందని, చట్టాన్ని అతిక్రమించే ఉద్దేశం ఎవరికీ లేదని మంత్రి స్పష్టం చేశారు.

**అసలేం జరిగిందంటే?..**

మంథనిలో జరిగిన ఒక సమావేశంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. "మంథనిలో ప్రతిరోజూ శ్రీధర్ బాబు ఉండకపోవచ్చు. కానీ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే మేము 2 గంటల్లో ఇక్కడికి వస్తాం. ఎవరైనా అడ్డంగా మాట్లాడితే వారిని అడ్డంగా నరుకుతాం" అని వ్యాఖ్యానించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి హింసాత్మక వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ విపక్షాలు మండిపడుతున్నాయి.

# తెలంగాణలో మండుతున్న ఎండలు

**మొదటిపేజీ తరువాయి** – ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువ కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

# నన్ను కూడా ఇరికించాలని చాలా ట్రై చేశారు

**మొదటిపేజీ తరువాయి** – నేతలు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటుగా స్పందించారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ నేతల ఆరోపణలకు ఎలాంటి విలువ లేదని కొట్టిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణకు జరిగే అన్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, అది జీర్ణించుకోలేకనే బీజేపీ నేతలు ఆయన్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న భూ దందాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. గతంలో తనపై కూడా ఇలాంటి ఆరోపణలు చేశారని, అయితే ఎలాంటి ఆధారాలు చూపించేకపోయారని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత కూడా తనను ఎక్కడో ఒకచోట ఇరికించాలని తెగ ట్రై చేశారని... కానీ, సాధ్యం కాకపోవడంతో చాలా నిరాశ చెందారని అన్నారు. సమస్యల ప్రాతిపదికన చర్చించకుండా కేవలం బురదజల్లడమే లక్ష్యంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదని ఆయన హితవు పలికారు. రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం రాష్ట్ర ప్రయోజనాల కోసమని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు అండగా ఉంటాయని జగ్గారెడ్డి పునరుద్ఘాటించారు.

# టీటీడీ లో ఖాళీ గోనె సంచుల సేకరణకు ఈ-టెండర్ల ఆహ్వానం..!

చివరి తేదీ ఏప్రిల్ 22 సాయంత్రం 5 గంటలుగా నిర్ణయించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ గడువును తప్పకుండా గమనించి ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలనుకునే వారు టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ-కొనుగోలు పోర్టల్‌ను సందర్శించవచ్చు. అదనంగా, తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం జనరల్ మేనేజర్ (వేలం) కార్యాలయాన్ని కార్యాలయ సమయాల్లో సంప్రదించే అవకాశం కూడా ఉంది. మరిన్ని వివరాల కోసం 0877-2264429 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. తిరుమల వంటి ప్రముఖ ధార్మిక క్షేత్రంలో వచ్చే ఈ టెండర్.. చిన్న వ్యాపారాల నుంచి పెద్ద సంస్థల వరకు అందరికీ ఒక మంచి అవకాశంగా మారే అవకాశం ఉంది. సమయాన్ని వృథా చేయకుండా దరఖాస్తు చేసి ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అధికారులు పిలుపునిస్తున్నారు.

# క్వాంటం రంగంలో ఏపీ సరికొత్త అధ్యాయం

**మొదటిపేజీ తరువాయి** – క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీని ఏర్పాటు చేసిన రాష్ట్రంగా ఏపీ ఘనత సాధించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదుపాయాలను మంగళవారం ప్రారంభించారు. ఈ ఆవిష్కరణతో క్వాంటం రంగంలో రాష్ట్రం కీలక ముందడుగు వేసినట్లయింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన '1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ'తో పాటు, గన్నవరంలోని మేధా టవర్స్‌లో ఉన్న '1క్యూ క్వాంటం ఫెసిలిటీ'ని సీఎం ప్రారంభించారు. ఈ రెండు కేంద్రాలు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించే టెస్ట్ బెడ్స్‌గా పనిచేస్తాయి. మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ అత్యంత శీతల ఉష్ణోగ్రత వద్ద పనిచేసేలా వీటిని రూపొందించారు. ఈ కొత్త సదుపాయాలతో అమరావతి క్వాంటం వ్యాలీకి ఇప్పుడు క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను పరీక్షించి, సర్టిఫై చేసే సామర్థ్యం లభించింది. క్వాంటం కంప్యూటర్ పరికరాలు తయారుచేసే కంపెనీలకు, పరిశోధకులకు, విద్యార్థులకు, నిపుణులకు ఈ టెస్ట్ బెడ్స్ ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్, డీఎస్టీ ప్రతినిధులు, వివిధ క్వాంటం కంపెనీల అధిపతులు, ఐఐటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు.

# కూతురిని గుర్తుచేసుకుని సింగర్ చిత్ర భావోద్వేగం..

**మొదటిపేజీ తరువాయి** – మాతో లేవన్న వాస్తవం ఎప్పటికీ బాధ కలిగిస్తూనే ఉంటుంది. కానీ, మనం మళ్లీ కలిసేంత వరకు నువ్వు ఎప్పటికీ నా గుండెల్లోనే ఉంటావు" అని చిత్ర తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కుమార్తె మరణించి ఏళ్లు గడుస్తున్నా, ఆ వేదన తనను ఇంకా వెంటాడుతూనే ఉందని ఈ పోస్ట్ ద్వారా ఆమె పంచుకున్నారు. విజయ్ శంకర్‌తో వివాహమైన చాలా సంవత్సరాల తర్వాత 2002లో చిత్రకు నందన జన్మించింది. ఈ తీవ్ర విషాదం నుంచి కోలుకోవడానికి తనకు సంగీతం, ఆధ్యాత్మికత ఎంతగానో సహాయపడ్డాయని చిత్ర గతంలో చాలాసార్లు చెప్పారు. వ్యక్తిగత జీవితంలో ఇంతటి వేదన ఉన్నప్పటికీ, ఆమె తన వృత్తిని ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదు. నాలుగు దశాబ్దాల కెరీర్‌లో తెలుగు, తమిళం సహా పలు భాషల్లో 25,000కు పైగా పాటలు పాడి 'దక్షిణ భారత నైటింగేల్'గా పేరుపొందారు. పద్మభూషణ్‌తో పాటు ఎన్నో జాతీయ అవార్డులను ఆమె అందుకున్నారు.

# ఇరాన్ అమెరికా యుద్ధం ఎఫెక్ట్, భారత్ సహా వివిధ దేశాల్లో పేదరికంలోకి 88 లక్షలమంది

**మొదటిపేజీ తరువాయి** – కూరుకుపోయే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. పశ్చిమాసియాలో సంక్షోభం నేపథ్యంలో ఇప్పటికే చమురు ధరలు భారీగా పెరిగాయి. పలు దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. ఈ సంక్షోభం భారత్ పైనా తీవ్ర ప్రభావం చూపనుందని ఐక్యరాజ్యసమితి తాజాగా తెలిపింది. 'పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు.. ఆసియా, పసిఫిక్‌లో మానవ అభివృద్ధిపై ప్రభావాలు' పేరుతో ఐక్యరాజ్యసమితి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఓ నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం యుద్ధ ప్రభావం ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధిని తగ్గిస్తుంది. ప్రజల జీవనోపాధిపై ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఈ యుద్ధం ప్రభావం భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, ఫిలిప్పీన్స్‌తో సహా అనేక దేశాల్లో ఆహార భద్రత ఒత్తిళ్లు తీవ్రమవుతాయని హెచ్చరించింది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే భారతదేశంలో యూరియా నిల్వలు తగ్గిపోతాయని తెలిపింది. హర్మూజ్ జలసంధి పరిసరాల్లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా భారత్‌లో వైద్య పరికరాలకు సంబంధించిన ముడి పదార్థాల ధరలు యాభై శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. మెడిసిన్స్ ధరలు ఇప్పటికే పది నుంచి పదిహేను శాతం పెరిగిన విషయాన్ని గుర్తు చేసింది.

# షారుఖ్ ఖాన్ డైలాగ్ తో అమెరికాకు ఇరాన్ వార్నింగ్..

**మొదటిపేజీ తరువాయి** – మీడియాలో స్పందిస్తూ, ఇరాన్ నౌకాదళం పూర్తిగా కనుమరుగైపోయిందని ప్రకటించారు. అమెరికా దళాలు ఇప్పటికే 158 ఇరాన్ నౌకలను సముద్రంలో ముంచివేశాయని పేర్కొన్నారు. కేవలం కొన్ని ఫాస్ట్ అటాక్ షిప్స్ మాత్రమే మిగిలి ఉన్నాయని, వాటిని తాము పెద్ద ముప్పుగా పరిగణించడం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ఆరోపణలను తిప్పికొడుతూ ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ ఒక వీడియోను విడుదల చేసింది. తమ వేగవంతమైన క్షిపణి బోట్లను 'పర్షియన్ గల్ఫ్ ఎర్ర తేనెటీగలు'గా అభివర్ణిస్తూ, అవి ఇప్పుడే వార్మప్ అవుతున్నాయని తెలిపింది. హర్మూజ్ జలసంధిపై తమకే పూర్తి పట్టు ఉందని ఇరాన్ స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికా యుద్ధ నౌకలు, ఇరాన్ మిస్సైల్ బోట్ల మధ్య మాటల యుద్ధం, సైనిక ఉద్రిక్తతలు తార స్థాయికి చేరాయి.

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

**మొదటిపేజీ తరువాయి** – మంగళవారం ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 'ఈ రోజు అంబేద్కర్ జయంతి. ఆయనకు నేను హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నా. అంబేద్కర్ సామాజిక న్యాయానికి జీవితాంతం పోరాడారు. అదే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. మౌలిక వసతులు, పరిశ్రమల అభివృద్ధి ద్వారా సమగ్ర ప్రగతి సాధ్యం అవుతుంది. ఆర్టికల్370 రద్దు తర్వాత రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చింది. మావోయిస్టు ప్రభావిత జిల్లాలు కూడా ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్నాయి. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని మన రాజ్యాంగం మన నుంచి ఆశిస్తోంది. ఉత్తరాఖండ్ దీనిని ముందుకు తీసుకువెళ్లి దేశానికి ఒక మార్గాన్ని చూపింది' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'2029 నుంచే అమలు కావాలి'**

నాలుగు దశాబ్దాల నిరీక్షణ తర్వాత పార్లమెంట్? నారీశక్తి వందన్ అదినియం ఆమోదించిందని ప్రధాని మోదీ తెలిపారు. 'మన సోదరీమణులు, అడబిడ్డల సంక్షేమం, రక్షణ, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అనేది డబుల్ సర్కార్ అత్యధిక ప్రాధాన్యాల్లో ఒకటి. శాసనసభలు, లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అన్ని పార్టీలు ముందుకొచ్చి ఈ గొప్ప బిల్లుకు మద్దతు ఇచ్చాయి. మహిళలకు లభించిన ఈ హక్కు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదు. 2029లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతూ ఉంటాయి. 2029 నుంచే ఈ రిజర్వేషన్లు అమలు కావాలి. ఇది దేశంలో ప్రతీ సోదరి, ఆడవిడ్డ కోరిక. మాతృశక్తి ఆకాంక్షను గౌరవిస్తూ ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చర్చలు జరుగుతాయి. మహిళలకు సంబంధించిన ఈ పనిని అన్ని పార్టీలు కలిసి ఏకాభిప్రాయంతో పూర్తి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**దేవభూమిని శుభ్రంగా ఉంచండి : ప్రధాని మోదీ**

హరిద్వార్‌లో జరగబోయే కుంభమేళాను వైభవోపేతంగా, దివ్యంగా, పరిశుభ్రంగా నిర్వహించాలని కూడా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ప్లాస్టిక్ సీసాల కుప్పలు, చెత్తా చెదారం దేవభూమి పవిత్రతకు హాని కలిగిస్తున్నాయి. అందువల్ల, మన పుణ్యక్షేత్రాలైన దేవభూమి ప్రదేశాలను పరిశుభ్రంగా, అందంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా కూడా జరగనుంది. ఈ విశ్వాస సంగమాన్ని దివ్యంగా, వైభవంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు మనం అన్ని విధాలా కృషి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'ఏడాది పొడవునా టూరిజం అవసరం'**

ఉత్తరాఖండ్?లో 12 నెలల పర్యటకం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని ప్రధాని తెలిపారు. ముఖ్యంగా శీతాకాలంలో కూడా పర్యటకులను ఆకర్షించేలా రాష్ట్రం ముందుకు వస్తోందని చెప్పారు. వింటర్ టూరిజం, వింటర్ స్పోర్ట్స్, డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు ఉత్తరాఖండ్ ప్రముఖ కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రధాని తన 2023 పర్యటనలో కైలాస్, ఓం పర్వత్ సందర్శించిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పటి నుంచి యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. స్థానికులకు ఉపాధి అవకాశాలను పెంచిందని తెలిపారు. ఉత్తరాఖండ్ సహజ అందాలను, పవిత్రతను కాపాడితేనే పర్యటకం దీర్ఘకాలంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ వల్ల ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం ఆరు గంటల నుంచి సుమారు 3 గంటలకు తగ్గనుంది. 213 కిలోమీటర్ల పొడవైన 6 వరుసల ఎకనామిక్ కారిడార్‌ను 12వేల కోట్లతో నిర్మించారు. మొదట సహారన్‌పూర్‌లో ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా నిర్మించిన ఎలివేటెడ్ సెక్షన్‌లో వన్యప్రాణుల కారిడార్‌ను ప్రధాని పరిశీలించారు. సహారన్‌పూర్, డెహ్రాడూన్ వీధుల్లో రోడ్ షో నిర్వహించారు.డెహ్రాడూన్ సమీపంలోని మా దత్ కాళీ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

**మొదటిపేజీ తరువాయి** – రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు.

**దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం :** పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదలకు నాణ్యమైన విద్య కోసం :** సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

**తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర : కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేద్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. "గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నాం. వెనుక నుంచి గోతులు తవ్వేవారిని మీరే ఏదో ఒకటి చేయకపోతే నష్టం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోంది"– రేవంత్ రెడ్డి, సీఎం

# ఏపీలో డీలిమిటేషన్ పై విస్తృత చర్చ..

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ లో ఎన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయి? లోక్ సభ సీట్లు ఎన్ని పెరగవచ్చు? నియోజకవర్గాల పునర్విభజనలో ఎలాంటి మార్పులు చోటుచేసుకోబోతున్నాయనేది ఆసక్తిరకంగా మారింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ స్వరూపంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. 175 అసెంబ్లీ స్థానాలు 269కి పెరగబోతున్నాయి. అలాగే లోక్ సభ నియోజకవర్గాలు 25 నుంచి 38కి పెరిగనున్నాయి. . పునర్విభజన వల్ల రాష్ట్రంలో ఏకంగా 88 అసెంబ్లీ స్థానాలు పెరగడం వల్ల యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, మహిళలకు చట్టసభల్లో మరింత ప్రాతినిధ్యం పెరుగుతుంది. కొత్త నాయకత్వం అభివృద్ధి చెందుతుంది. చదువుకున్న యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు ఈ పరిణామం దోహదం చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టారాజ్యంగా నియోజకవర్గాలను పునర్విభజించారని ఆరోపణలున్నాయి. వాటిని చక్కదిద్దేందుకు, ఓటర్ల సంఖ్య పరంగా రాష్ట్రంలో ప్రస్తుతం కొన్ని నియోజకవర్గాల మధ్య ఉన్న వ్యత్యాసాల్ని సరిదిద్దేందుకు, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు, చట్టసభల్లో మహిళలు, యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీల ప్రాతినిధ్యం పెరిగేందుకు పునర్విభజన దోహదం చేస్తుంది. నియోజకవర్గాల పరిధి తగ్గడం వల్ల పాలనాపరంగా సౌలభ్యం ఉంటుంది. మంత్రివర్గం సంఖ్య కూడా పెరుగుతుంది. వివిధ వర్గాల రాజకీయ ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు పార్టీలకు వెసులుబాటు లభిస్తుంది. అందుకే రాజకీయాలకు అతీతంగా పార్టీలన్నీ పునర్విభజన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనతో మహిళా రిజర్వేషన్ చట్టం అమలు వల్ల మహిళలకు చట్టసభల్లో విశేష ప్రాతినిధ్యం లభిస్తుంది. ప్రస్తుతం శాసనసభలో 175 మందిలో 22 మంది మాత్రమే మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో మహిళలకు అధికారికంగా 33 శాతం రిజర్వేషన్ లభిస్తుంది. అంటే 88 మంది మహిళా ప్రతినిధులు దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందనే విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూటమి పక్షాల సమావేశంలో వెల్లడించారు. దీంతో దేశంలో ఉత్తరాదిన స్థానాలను పెంచుకుని, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గిస్తారనే అపోహలతో విపక్షాలు పోరాటానికి సిద్ధమవుతున్నాయని సమాచారం. 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల వారీగా అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని సంకేతాలిచ్చారు. దీంతో ఉన్న అసెంబ్లీ, లోక్ సభ స్థానాల్లో 50శాతం మేర అదనంగా పెరుగుతాయని రాజకీయ పక్షాలు భావిస్తున్నాయి. నియోజకవర్గాల సంఖ్య పెంపు కంటే ముందే మహిళా రిజర్వేషన్ చట్టం, డీలిమిటేషన్ చట్టాలకు సవరణలు ప్రతిపాదిస్తూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు తీసుకురాబోతున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనుంది. ఆంధ్రప్రదేశ్ లో నియోజకవర్గాల పునర్విభజనతో విశేష ప్రయోజనాలున్నాయిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. జనసేన ముఖ్యనేతలతో సమావేశమైన ఆయన నియోజకవర్గాల పునర్విభజన నిర్ణయాన్ని స్వాగతించారు. పార్టీ నాయకులు నిత్యం ప్రజలతో ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భవిష్యత్తులో జరిగే నియోజకవర్గాల పునర్విభజనతో జనసేన పార్టీనాయకులు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేయాలన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియతో పెరిగే అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన బలపడాలనే సంకేతాలిచ్చారు. ఏపీలో పెరగబోతున్న కొత్త అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాజకీయపార్టీలకు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చేవారికి ప్రయోజనకరంగా ఉండబోతున్నాయి. మహిళా రిజర్వేషన్లతో పెరిగే స్థానాల్లోనూ మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఉండబోతోంది. దీంతో రాజకీయాల్లోకి మహిళాలోకం కీలక పాత్ర పోషించే అవకాశాలు వెతుక్కొస్తున్నాయి. ప్రజలతో సన్నిహిత సంబంధాలతో ఉన్న మహిళా నేతలకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందనే భరోసా లభిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో పెరగనున్న అసెంబ్లీ నియోజకవర్గాలు, లోక్ సభ నియోజవర్గాలు ఏరాజకీయ పార్టీకి వరంగా మారుతుందోననే చర్చ విస్తృతంగా సాగుతోంది.

# దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని తన నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులతో ఇలాంటి సాహసయాత్ర నిర్వహించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ నెల ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు 16 రోజుల పాటు ఈ సాహసయాత్ర కొనసాగనుంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 21 మంది విద్యార్థులు (8 మంది బాలికలతో సహా) ఈ బృందంలో ఉన్నారు. వీరంతా సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించనున్నారు. ఏప్రిల్ 15న మధ్యాహ్నం ఈ బృందం నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకొని, అక్కడి నుంచి తమ యాత్రను ప్రారంభిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ముఖాముఖి నిర్వహించారు. వారిలో స్ఫూర్తి నింపుతూ, "ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులుగా మీరు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు వెళ్లడం చాలా ఆసక్తిగా, గర్వంగా ఉంది. సాధారణ వ్యక్తులలో లేని కృషి, పట్టుదల మీలో ఉన్నాయి. జీవితంలో మీరు ఎన్నో అవమానాలు, మాటలు ఎదుర్కొని ఉంటారు. వాటన్నింటినీ అధిగమించి ఈ స్థాయికి రావడం అభినందనీయం. మనలో ఉన్న కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు. "మీలాంటి వారిని ప్రోత్సహిస్తే సమాజంలో కూడా గొప్ప మార్పు వస్తుంది. ఈ కార్యక్రమాన్ని నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. మా కుటుంబంలో కూడా ఒకరు మాట తడబాటుతో ఇబ్బంది పడ్డారు. ఎంతోమంది ఎగతాళి చేశారు. దేవుడు ప్రతి కుటుంబానికి ఒక పరీక్ష పెడతాడు, దానిని జయించే శక్తిని కూడా ఇస్తాడు. ఆ శక్తి మీ అందరిలో ఉంది. ప్రభుత్వం మీకు









అండగా ఉంటుంది. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి. సమాజం మిమ్మల్ని గౌరవించేలా, సొంత పిల్లల్లా చూసుకునేలా మీరు ఎదగాలి" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. "ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారు చెప్పినట్టు 'అమ్మకు చెప్పలేని పని చేయవద్దు' అనే మాటను జీవితాంతం గుర్తుంచుకోండి. నా జీవితంలో కూడా ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఎంతో సాయం చేశారు. అదేవిధంగా మీరు కూడా సమాజానికి తిరిగి సేవ చేయాలి. కనీసం 10 మందికి సాయపడాలి. మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే భయపడేలా మీ కృషితో, పట్టుదలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని మంత్రి ఉద్బోధించారు.ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగుల ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

అఖండ భూమి

బుధవారం 15-04-2026

## నందవరం గ్రామపంచాయతీలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** బనగానపల్లె మండలం నందవరం గ్రామ పంచాయితీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బనగానపల్లె మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పివి కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కుమార్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అదేవిధంగా 7 మంది శానిటేషన్ సిబ్బందినీ ఘనంగా శాలువలతో సత్కరించారు వారికి కొబ్బరి నూనె, సబ్బులు, చేతి బ్లౌజులు మాస్కులు మొదలైనవి ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా నందవరం గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పివి కుమార్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. నందవరం గ్రామంలో నివసిస్తున్న ప్రతి ఒక్క నిరుపేదకు స్థలం ఇచ్చి భవిష్యత్తులో ఇల్లు కూడా కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇల్లు లేని వారు ఒక ఎస్సీ ఎస్టీ వాళ్లు మాత్రమే కాకుండా బీసీలలో ఓసీలలో కూడా ఇల్లు లేని వారు ఉన్నారు వారికి కూడా ఖచ్చితంగా ఇంటి స్థలాలు ఇప్పించడం గాని, స్థలం ఉన్నవాళ్లకు ఇల్లు కట్టుకోవడానికి బిల్డింగ్స్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, బోయ వెంకన్న, రమణారెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ప్రజా భద్రతను కాపాడడం ద్వారా రాజ్యాంగ విలువలను పరిరక్షించాలి



ఆలమూరు ఎస్సై జి నరేష్.

**ఆలమూరు,ఏప్రియల్ 14(అఖండ భూమి న్యూస్):** నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆలమూరు ఎస్సై జి నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆలమూరు పోలీస్ స్టేషన్ లో తన పోలీస్ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సమాన హక్కుల సాధనకు కృషి చేసిన మహనీయుడని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మహత్తర విలువలకు పునాది అని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపూర్వమని ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, సమాజంలో వివక్ష లేకుండా చట్టం ముందు అందరూ సమానంగా ఉండేలా కృషి చేయడం మన బాధ్యతని, పోలీస్ శాఖ సిబ్బంది అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ నిబద్ధత, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని, శాంతి, సామరస్యం, ప్రజా భద్రతను కాపాడడం ద్వారా రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు. హాజరైన సిఐ వెంకట్రావు





**మాచవరం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 తేది వరకు జరుగుతాయని పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అగ్నిమాపక కేంద్రం కే శ్రీనివాసరావు తెలిపారు. మొదటి రోజైన మంగళవారం అగ్ని ప్రమాదాలలో అమరవీరులైన అగ్నిమాపక శాఖ వారికి దేశవ్యాప్తంగా నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మంగళవారం పిడుగురాళ్ల పట్టణ జ.×.,ా. వెంకటరావు అగ్నిమాపక అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంస్మరణ అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం అగ్నిమాపక పరికరాలు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ తో పాటు పిడుగురాళ్ల అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. బుధవారం రెండవ రోజు పట్టణంలోని పెట్రోల్ బంకులు గ్యాస్ గోడౌన్లు షాపింగ్ మాల్స్ నందు అగ్ని ప్రమాదాల నివారణ మీద ప్రదర్శన మరియు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎఱ శ్రీనివాసరావు తెలిపారు.

## పాత్రికేయుడు కీర్తిశేషులు కాలువ రమణ కుటుంబానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు :రూ. లక్ష ఆర్థిక సాయం



**కళ్యాణదుర్గం ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు కాలువ రమణ కుటుంబానికి ఎమ్మెల్యే తనవంతు ఆర్థిక సాయం చేశారు. గతం లో ప్రకటించిన విధంగా రమణ కుటుంబ సభ్యులకు తన క్యాంప్ కార్యాలయంలో రూ.లక్ష నగదు అందజేశారు. ఈ సందర్భంగా రమణ భార్య కాలువ రాజేశ్వరి, కూతురు కాలువ జాహ్నవి ను అడిగి వారి పరిస్థితి ని తెలుసుకున్నారు. భవిష్యత్తు లో ఏ అవసరం వచ్చిన తనవంతు సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు రమణ భార్య, కూతురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్త బ్యూరో భోగేశ్వర్ రెడ్డి, టీవీ5 సీనియర్ కరెస్పాండెంట్ గుడిపుటి చంద్రశేఖర్, ఏబీఎన్ బ్యూరో సురేష్, ప్రెస్ క్లబ్ ఆడహక్ కమిటీ అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఆర్థిక సహాయం చేసినందుకు సీనియర్ జర్నలిస్టు దివంగత కాలవ రవణ సతీమణి రాజేశ్వరి, కూతురు జాహ్నవి ప్రత్యేకంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్.డి.పి.ఐ) ఆధ్వర్యంలో డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్135 వ జయంతి వేడుక నిర్వహణ...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం ఎస్.డి.పి.ఐ అసెంబ్లీ అధ్యక్షులు ఖలీల్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆరిఫ్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్.డి.పి.ఐ)జిల్లా కమిటీ మెంబర్ అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఎస్.డి.పి.ఐ డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ గొప్పతనం,దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.డి.పి.ఐ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమానత్వం,సామాజిక న్యాయం,విద్య మరియు హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా తీసుకుని సమాజంలో ఉన్న అసమానతలను తొలగించాలని ఆయన ఇచ్చిన సందేశాన్ని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలైన సామాజిక సమానత్వం,హక్కుల పరిరక్షణ,విద్యాభివృద్ధి,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భారతరత్న డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...!!

భారత రాజ్యాంగం నిర్మాత...డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్...!!

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్....!!

డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన మూడు సూత్రాలు...!!

బోధించు..!! సమీకరించు..!! పోరాడు..!!

భారతరత్న డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ చెప్పిన మూడు మాటలు...!!

స్వేచ్ఛ..!! సమానత్వము..!!

సర్వభౌమత్వం..!!

ఆయన చెప్పిన సూత్రాలే,మాటలు నేటి సమాజానికి,నేటి యువతకు దిశా నిర్దేశం...!!

సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కలి.వెంకటేశ్వర్లు..



**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నందికొట్కూరు కామ్రేడ్ వినోద్ మిశ్రా కార్యాలయంలో బాబా సాహెబ్ డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక కార్యకర్త,పారిశ్రామికవేత్త గుజ్జుల.గౌరీఈ శ్వర్ నాయుడు,ప్రముఖ సినీ పరిశ్రమ శ్రీరామ టాకీస్ యజమాని రామిరెడ్డి,వాల్మీకి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు మురళి ముఖ్య అతిథులకు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమానత్వపుజ్యోతి,అంబేద్కర్ మార్గమే మా దారి.!భారత రాజ్యాంగ శిల్పి,పీడితుల స్వరంగా నిలిచిన మహానేత డాక్టర్ బి.ఆర్.అంబేద్కరు135వ జయంతి వేడుక సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం,సామాజిక న్యాయం కోసం విద్య,సమానత్వం,స్వాభిమానం కోసం ఆయన సాగించిన పోరాటం నేటికీ మార్గదర్శకం అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన మూడు మంత్రాలు---శిక్షణ పొందండి,సంఘటితం అవ్వండి,పోరాడండి,ఇవే నేటి యువతకు దిశానిర్దేశం! ఇది కేవలం జయంతి కాదు!ఇది ఉద్యమ దినం అన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా! కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే సమయం ఇది అన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడటం అంటే-అంబేద్కర్ ఆలోచనలను కాపాడటం అన్నారు.ప్రతి హక్కు వెనుక ఆయన త్యాగం ఉంది,ప్రతి స్వేచ్ఛ వెనుక ఆయన విజన్ ఉంది అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మార్గం సమానత్వం,స్వేచ్ఛ,సోదరత్వం,ఉండాలని అంబేద్కర్ స్ఫూర్తిగా రాజ్యాంగంలో కోసం రాజ్యాంగాన్ని కాపాడడానికి మనమంతా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమైనార్టీ నాయకులు మల్యాల బషీర్,లైన్మెన్,బి.వెంకటేశ్వర్లు,సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ తాలూకా నాయకులు లింగాల.శ్రీనివాసులు,వి.ఏసన్న,టి.నరసింహులు,వి.శ్రీరాములు,దాస ం, నాగేశ్వరరావు,స్వాములు,ఆర్.వై.ఏ,నాయకుడు,లింగాల. శివకుమార్,భాను,మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్.బి.బి,నాగేంద్రమ్మ,నూర్జహాన్,ఎస్.మూర్తి జాబి,తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన ఆశాజ్యోతి డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్...డాక్టర్ దారా.సుధీర్...!!

ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...!!!

ముఖ్య అతిథిగా వై.సి.పి నందికొట్కూరు ఇంచార్జ్ డాక్టర్,దా రా.సుధీర్....!!

భారీగా తరలివచ్చిన వై.సి.పి నాయకులు,కార్యకర్తలు...!!

సి.ఎస్.ఐ పాలెం,ఏ.బి.ఎం పాలెంలలో ర్యాలీతో స్వాగతం పలికిన స్థానిక ప్రజలు...!!

పట్టణం అంతా జై.భీమ్...జై జై.భీమ్ జై.భీమ్...జై జై.భీమ్ జై.జై..భీమ్ నినాదాలతో...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో బడుగు,బలహీన,వర్గాల,ఆశాజ్యోతి డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ అని వై.సి.పి నందికొట్కూరు ఇంచార్జ్ డాక్టర్ దారా.సుదీర్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు.ఎందుకంటే ఆయన చిన్నతనంలోనే ఆయన ఎన్నో అవమానాలు పొందడం జరిగింది అన్నారు.ఇక ఎవరు కూడా అవమానాలు పొందకూడదు ఉద్దేశంతో ఆయన సమాజానికి చేసిన త్యాగం మనం ఎన్నటికీ మరువలేనిది అన్నారు.దేశంలోనే చిన్న కుటుంబంలో జన్మించిన ఆయన ప్రపంచంలోనే ఎవరు కూడా చదవలేని చదువులు అన్నిటిని ఆయన అభ్యసించడం జరిగిందన్నారు.అలాంటి మహోన్నత వ్యక్తిని మనం ఈరోజు స్మరించుకుంటున్నామంటే దానికి కారణం ఆయన సమాజానికి చేసిన సేవ గొప్పది అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించి మాట్లాడాలంటే చాలా సమయం పడుతుంది అన్నారు.అనంతరం నందికొట్కూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్,ఏ.బీ.యం పాలెం,సీ.ఎస్.ఐ పాలెం ప్రాంతాల్లో డాక్టర్,బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించాను.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రపంచ మేధావి డాక్టర్.బీ.ఆర్ అంబేద్కర్135 వ జయంతి సందర్భంగా ఏ.బీ.యం పాలెం,సీ.ఎస్.ఐ పాలెంలో ర్యాలీ నిర్వహించి,అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలు సమర్పించాను.అనంతరం జోహార్ అంబేద్కర్...జై భీమ్...జై జై...భీమ్...అంటూ నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి135 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ.బీ.యం,సీ.ఎస్.ఐ పాలెం ప్రాంతాలకు వెళ్లినప్పుడు నాకు కాలనీ వాసులు ఇచ్చిన అపూర్వ స్వాగతానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు మన్సూర్,అన్ని మండలాల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## హక్కులకై పోరాడుదాం..

లౌకికవాదాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్ కు నివాళి

వ్యవసాయ కార్మిక సంఘం.. జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్....



**దేవనకొండ ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాపాడుకోవడం అదేవిధంగా ఈ దేశంలో లౌకికవాదాన్ని రక్షించుకోవడమే నేటితరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఇచ్చే ఘన నివాళి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ పేర్కొన్నారు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు దేవనకొండ మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) మండల అధ్యక్షులు వై మహేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి కృషి చేయడమే ఆయన ఆశయ సాధన కృషి చేసిన వారం అవుతావని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.తన జీవితంలో అనేక అవమానాలను ఎదుర్కొని ఉన్నత విద్యలను అభ్యసించి, అనేక మందిని కూడగట్టి పలు పోరాటాలు, తిరుబాట్లు చేశారన్నారు. చివరకు రాజ్యాంగాన్ని కూడా ఒక సాధనంగా చేసుకుని ఈ సామాజిక ఆర్థిక అసమానతలు నిర్మూలించి, ఉత్తమ సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో పని చేశారన్నారన్నారు. స్త్రీల విముక్తి కోసం అంబేద్కర్ 1922లోనే మొట్టమొదటి మహిళా సంఘాన్ని స్థాపించి తన భార్య రమాబాయిని అందులో క్రియాశీలక భాగస్వామిని చేశారు. సమాజంలో, కుటుంబాలలో స్త్రీలు మోస్తున్న బాధ్యతల బరువుతోపాటు వారు ఎదుర్కొన్న వివక్షను ఆయన రచనలలో ఎత్తి చూపారనీ. స్త్రీల దుస్థితికి కారణమైన మనుస్మృతి తగులబెట్టారని అన్నారు. అణగారిన కులాల సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అని పేర్కొన్నారు. తొలి న్యాయశాఖ మంత్రిగా సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలు రూపొందించడంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదన్నారు. కార్మికులకు 8 గంటలు పనిదినం ఉండాలని కృషి చేశారు. కార్మికుల ఆరోగ్య భద్రత కోసం, భారత ఫ్యాక్టరీల చట్టం ద్వారా పనిచేసే స్థలాలలో నిర్దిష్టమైన నియమ నిబంధనలు, జవాబుదారీతనం ఉండేలా చేశారనీ కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం, కార్మిక సంఘాలను రిజిస్టర్ చెయ్యాలని ప్రతిపాదించడం వంటి ఎన్నో సదుపాయాలు కోసం కృషి చేశారనీ పేర్కొన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యూసుఫ్ భాష వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వీరేంద్ర నాయుడు డివైఎఫ్ఐ నాయకులు పెద్దయ్య ప్రజా సంఘాల నాయకులు సుంకన్న, ఈరప్ప, కౌలుట్ల, రామాంజనేయులు, రవి కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నాతవరంలో స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అనిత పర్యటన: పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



**ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో మంగళవారం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విస్తృతంగా పర్యటించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని, నాతవరం ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా స్థానిక లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న సోలార్ గృహాన్ని వారు ప్రారంభించారు. వీటితో పాటు నాతవరం, కృష్ణదేవిపేట, గొలుగొండ మండలాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను వారు లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, స్పీకర్ అయ్యన్నపాత్రుడి ఆశీర్వాదంతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని, ఆయన తన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తున్నారని కొనియాడారు. నర్సీపట్నం అభివృద్ధికి అయ్యన్న కుటుంబం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన పోలీస్ స్టేషన్ల నిర్మాణాలను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో దళితవాడలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఆరు నెలల్లో నియోజకవర్గంలో గంజాయిని నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. నేర ప్రవృత్తి కలిగిన రౌడీషీటర్లపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న,డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు....!!

విద్యతోనే మనిషి తలరాత మారుతుంది....!!

గుజ్జుల.గౌరీశ్వర నాయుడు...



**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** విద్య ఒక్కటే మనిషి తలరాతను మార్చగలదు అనే అంబేద్కర్ మహావాక్యాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలి అని ప్రముఖ సామాజిక కార్యకర్త గుజ్జుల.గౌరీశ్వర నాయుడు పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్135 వ జయంతి వేడుకలు సందర్భంగా 2026,ఏప్రిల్14న ఆల్ ఇండియా రేడియో (ఆకాశవాణి)కర్నూలు స్టేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.స్టేషన్ డైరెక్టర్ గుర్రం.చంద్రశేఖర్ రావు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరీశ్వర నాయుడు,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్,బాబాసాహెబ్.బి.ఆర్.అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాదు,ఆధునిక భారతదేశానికి బలమైన పునాదులు వేసిన మహామేధావి అని కొనియాడారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి రక్షణ కల్పించే గొప్ప కవచమని పేర్కొన్నారు.హిందూ కోడ్ బిల్ ద్వారా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు,విడాకుల హక్కు కల్పించి స్త్రీ సాధికారతకు ఆయన బాటలు వేశారని తెలిపారు.అలాగే కార్మికుల పని గంటలను12నుండి 8 గంటలకు తగ్గించడం,కనీస వేతన చట్టం,ప్రసూతి సెలవులు మరియు ఉద్యోగుల రాష్ట్ర భీమా పథకం వంటి సౌకర్యాలు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషి ఫలితమేనని గుర్తుచేశారు.అణగారిన వర్గాలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా సామాజిక సమానత్వానికి ఆయన పునాది వేశారని,అంబేద్కర్ ఆశయాలైన సమానత్వం,స్వేచ్ఛ,మహిళా సాధికారత అనేవి మనందరికీ చిరస్థాయి వారసత్వమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకాశవాణి సిబ్బంది,పలువురు ప్రముఖులు,శ్రోతలు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశాన్ని నిలబెట్టిన గొప్ప దార్శనికుడు...డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్..!!

ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ.డీ.సీ.రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని...

బడుగు బలహీన వర్గాల దేవుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్..!!

అణగారిన వర్గాల ఆశాజ్యోతి...డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్...!!

మహిళల కోసం తన పదవిని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్....!!

కార్మికుల హక్కుల కోసం పని సమయం 12 గం!! నుండి 8 గం!! వరకు తగ్గించే కృషి చేసిన దర్శినికుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్..!!

ప్రపంచంలోనే గొప్ప విద్యావంతుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్..!!




**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశముగా భారతదేశాన్ని నిలబెట్టిన గొప్ప దార్శినికుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ అని ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి.రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న,డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్135 వ జయంతి వేడుక సందర్భంగా కర్నూలు పట్టణంలోని భారతరత్న,డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ సెంటర్లో అయన విగ్రహానికి ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని ముఖ్య అతిథిగా పాల్గొన్ని పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని మాట్లాడుతూ డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ భారతదేశంలో పుట్టడం మన అందరి అదృష్టం,అద్భుతమైన ప్రతిభాశాలి,విజ్ఞాన గని ఈ శతాబ్దపు మహా మేధావి డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ అయన అన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసి,ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశాన్ని నిలబెట్టిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అయన అన్నారు.దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్,అంతేకాకుండా మహిళా సాధికారతకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించిన దూరదృష్టి నాయకుడు అన్నారు.స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టి,ఆమోదం కోసం తన మంత్రి పదవికే రాజీనామా చేసిన త్యాగధనుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ అన్నారు.అలాగే కార్మికుల హక్కుల పరిరక్షణలో డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ పాత్ర గొప్పది,పని గంటలను12 నుంచి 8 గంటలకు తగ్గించేలా కృషి చేసిన దార్శనికుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ అన్నారు.ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించి ప్రజలను పాలకులుగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు అయన అన్నారు.రాజ్యాంగం ద్వారానే మనకు స్వేచ్ఛ,సమానత్వం, మానవ హక్కులు లభించాయి అన్నారు.అయితే ప్రస్తుతం దేశంలో రాజ్యాంగ విలువలను దెబ్బతీయాలనే ప్రయత్నాలు జరగడం ఆందోళన కలిగించే అంశం,ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉంది అన్నారు.జై భీమ్" నినాదంతో అందరం ఏకమై ముందుకు సాగాలి అని ఆయన పిలుపు నిచ్చారు.భారత రాజ్యాంగం పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఏపీ.ఈ.డబ్ల్యూ.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు,ప్రజా సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు,జిల్లా అధికారులు,జిల్లా అధ్యక్షులు మరియు ఇతర నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# అనితర సాధ్యుడు అజరామరుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర్ శ్రీనివాసన్.

**చిలకలూరిపేట ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** సామాన్య నిరుపేద కుటుంబంలో పుట్టి అసామాన్యునిగా ప్రపంచ ప్రజల నీరాజనాలు అందుకున్న మేధావి బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర్ శ్రీనివాస్ అన్నారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి కార్యక్రమం చిలకలూరిపేట కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాస్ రైజ్ సంస్థ డైరెక్టర్ చుక్కా విన్సెంట్ పాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోవూరి శ్రీధర్ పూలమాలలు వేసి ఘనంగా జయంతి జేజేలు పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి రైజ్ సంస్థ డైరెక్టర్ విశ్రాంత ఉపాధ్యాయుడు చుక్క విన్సెంట్ పాల్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మేధావిని బహుముఖ ప్రజ్ఞాశాలిని కన్న భరతమాత ధన్యురాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సార్వభౌమాధికారానికి ప్రతీక అయిన ఓటు హక్కును ప్రతి ఒక్క వయోజనునికి అందించి మేలు చేస్తే నేడు ఆ ఓటు విక్రయవస్తువుగా మారటం దురదృష్టకరమని అన్నారు. సభాధ్యక్షుడు ప్రసన్న మాట్లాడుతూ రిజర్వేషన్ వర్గాల వారికి ప్రత్యక్ష దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ హిందువులు పవిత్రంగా భగవద్గీతను భావిస్తే ముస్లింలు ఖురాన్ ను క్రైస్తవులు బైబిలు భావిస్తారని కానీ 140 కోట్ల మంది భారతీయులు భావించే పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం అని గుర్తించి నిరంతరం తన చేతిలో తన గుండెలో రాజ్యాంగాన్ని నిక్షిప్తం చేసుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను క్షణక్షణం అనుక్షణం భారత ప్రజలకు గుర్తు చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ఎం రాధాకృష్ణ ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిమున్, రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ నస్రుద్దీన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చేరెడ్డి శ్రీరామ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నర్సిరెడ్డి ,కోవూరి శ్రీధర్, ఎరగళ్ళ రవికుమార్, నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ, న్యాయవాది ఎప్పాల అంజిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్, గోవిందు ప్రభాకర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్,చిలకా నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగం సాంబయ్య మిరియాల వెంకటరత్నం పల్లె పోగు రాజు దాసరి



శ్యాంబాబు మంగళగిరి శ్రీనివాసరావు మైనారిటీ నాయకులు షేక్ లాలూ సలాం,షేక్ హుస్సేన్ షేక్ మహమ్మద్ రఫీ షేక్ మస్తాన్ షరీఫ్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం నాయకులు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు పిచ్చయ్య ఆచారి, కుంచాల ఆంజనేయులు కుంచాల సాంబయ్య ఎన్ దుర్గ, కొండె బోయిన శ్రీనివాసరావు కొత్తకోట మల్లికార్జునరావు మైనారిటీ నాయకులు షేక్ హుస్సేన్ షేక్ ఫక్రుద్దీన్ షేక్ సుభాని షేక్ జానీ ఎస్సీ నాయకులు సి.హెచ్. ఎలిజబెత్ రాణి దావల మరియ దాసు కొమ్మ తోటి శ్రీనివాసరావు ఎర్ర సాని కోటేశ్వరరావు చెన్నుపాటి శ్రీనాథ్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాతవరంలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం స్పీకర్ అయ్యన్నపాత్రుడు

రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర శాసనసభాపతి చింతకాయలఅయ్యన్న పాత్రుడు మరియు రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత విచ్చేసి ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా నాతవరం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం నాతవరం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్టీ బిజిలి యోజన పథకం అనే సోలార్ పథకాన్ని ప్రారంభించడం జరిగింది అనంతరం నాతవరం నూతన పోలీస్ స్టేషన్ని వారు ప్రారంభించి అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో స్పీకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య గర్ సోలార్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఈ పథకం ఉచితం గా వర్తింప చేస్తుందని బిసి ఓసి మైనార్టీలకు సబ్సిడీతో ఈ పథకం వర్తింప చేస్తుందని దీనివలన విద్యుత్తు వాడకంలో తక్కువగా విద్యుత్ బిల్లులు రావడంతో పాటు మిగిలి విద్యుత్తుని ప్రభుత్వం తీసుకొని వాటిని తిరిగి మన అకౌంట్లో డబ్బులు వేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా హోంశాఖ మాత్యలు వంగలపూడి అనిత మాట్లాడుతూ ఈరోజు మన అనకాపల్లి జిల్లాలో మూడు పోలీస్ స్టేషన్లు ప్రారంభించడం ఎంతో



ఆనందదాయకంగా ఉందని ఒక్కొక్క పోలీస్ స్టేషన్ కి రెండు కోట్లు యాభై లక్షలు నిధులతో ఈ యొక్క పోలీస్ స్టేషన్లు పూర్తి చేయడం జరిగిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టిన రోజున ఈ కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఈ ప్రాంతంలో గంజాయి నివారణకు చట్టపరమైన చర్యలు తీసుకొని అరికట్టడం జరుగుతుందని అలాగే గూండాయిజంగా ఉన్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని శాంతియుతంగా ఉండే విధంగా చర్యలు చేపడతామని ఆమె అన్నారు అనంతరం జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ఎంపీడీవో మరియు డ్రిల్ మాస్టర్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నర్సీపట్నం ఏఎస్పీ శ్రీనివాసరావు



నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజన్న వీర సూర్యచంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ నాతవరం మండల టిడిపి అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ నాతవరం కోఆపరేటివ్ బ్యాంకు సొసైటీ చైర్ పర్సన్ అప్పిరెడ్డి మాణిక్యం గన్నవరం కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ చైర్ పర్సన్ సింగంపల్లి సన్యాసి దేముడు నాతవరం మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయకుమార్ మాజీ ఎంపిటిసి బంగారు సూరిబాబు సామర్ల రామారావు పినిరెడ్డి జోగారావు నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగ వెంకట కృష్ణారావు నర్సీపట్నం జడ్పిటిసి శుకల రమణమ్మ జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ వివిధ గ్రామాల ఎంపీటీసీలు ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**చిలకలూరిపేట ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ డి ఈ అబ్దుల్ రహీం,మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన, లిఖిత రాజ్యాంగం. భిన్నత్వంలో ఏకత్వం, ప్రాథమిక హక్కులు, లౌకికవాదం మరియు సామాజిక న్యాయానికి ఇది ప్రతీక. 140 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసి, దేశ సమగ్రతను కాపాడుతోందనీ కొనియాడారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు టౌన్ ప్లానింగ్, తదితర మున్సిపల్ యంత్రాంగం పాల్గొన్నారు

## చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్న ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** స్థానిక నరసరావుపేట రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటొస్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, శ్రీ చైతన్య విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో గొప్ప అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఇంటొస్ ద్వారా ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి మొదటి బహుమతి విజేతలకు ట్యాబ్స్,రెండవ బహుమతి స్మార్ట్ వాచీలు, మూడవ బహుమతి రెడ్ బోల్డ్ బ్యాగ్స్,నాలుగవ బహుమతి స్పోర్ట్స్ వాచీలు, ఐదవ బహుమతి లంచ్ బాక్సులను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తి దాయకం : చిర్రోళ్ల రామాంజనేయులు



**అనంతపురం (ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అనంతపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజనేయులు అనంతపురం నగరంలో గల జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నగర కమిటీ నాయకులు పాల్గొనడం జరిగింది

## పి మాకవరం, శరబన్నపాలెం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు" సంపరి శివకుమార్", పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ "మచ్చలి మంగ తల్లి "





**కొయ్యూరు అల్లూరి జిల్లా ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు సమానత్వం సౌభ్రా తృత్వం అనేక విలువలు అందించిన మహా నేత అని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సంపరి శివకుమార్ పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చలి మంగ తల్లి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండలంలో పి మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాల, శరబన్నపాలెం గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా శివకుమార్ మచ్చలి మంగ తల్లి మాట్లాడుతూ అన్నగారిన వర్గాలు హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కలగాలని ఆయన కలలు కన్నారని అన్నారు. విద్యతో శక్తివంతులుగా ఎదగాలని నమ్మిన అంబేద్కర్ విద్య ప్రాధాన్యతను బలంగా ప్రచారం చేశారని ఆయన ఆశయాలు నేటి సమాజం నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి మాకవరం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు శ్యామల వెంకటేశ్వర్లు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# క్రికెట్ బెట్టింగ్పై ప్రత్యేక నిఘా

యర్రగొండపాలెం సీఐ కె.అజయ్కుమార్



**యర్రగొండపాలెం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** బెట్టింగ్ యాప్తో యువత జీవితాలు నాశనం అవుతున్నాయని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని యర్ర గొండపాలెం సీఐ కె.అజయ్ కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ హర్షవ ర్ధన్ రాజు ఆదేశాల మేరకు టీ దుకాణాలు, బహిరంగ ప్రదేశాల్లో కొంతమంది యువ కుల సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వాటిలో బెట్టింగ్ యాప్లు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా యువకులతో మాట్లాడుతూ తాత్కాలిక లాభాల ఆశతో బెట్టింగ్కు అలవాటు పడితే భవిష్యత్తు దెబ్బతింటుందని తెలిపారు. బెట్టింగ్లో గెలుపు కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయని, ఇది ఆర్థికంగా మాత్రమే కాకుండా కుటుంబ సమస్యలకు కూడా దారితీస్తుందని వివరించారు. యువత తమ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై దేవకుమార్, సిబ్బంది ఉన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన డాక్టర్ దార.సుధీర్....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో గత నెల 31న జర్నలిస్ట్ కాటేపోగు.స్వామన్న పై పట్టణానికి చెందిన యువకుడు కత్తి తో దాడి చేసి గాయపరిచారు.అయితే గత15 రోజులుగా కర్నూలు వైద్యశాలలో చికి త్స పొంది ఇంటికి తిరిగివచ్చారు.ఈ విషయం తెలుసుకున్న నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ దార.సుధీర్ మంగళవారం స్వామన్నను ఇంటికెళ్ళి పరామ ర్శించారు.ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు మన్సూర్,మార్కెట్ రాజు,యాట.ఓబులేష్,వై.వి.రమణ,ఉపేంద్ర రెడ్డి,బొల్లెద్దుల్లా.చిన్నికృష్ణ,రవికుమార్,తదితర వై.సి.పి నాయకులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీలకు నీటి తరలింపుపై వ్యతిరేకత....!!

అధికారులను అడ్డుకున్న రైతులు,సి.పి.ఐ నేతలు...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ముచ్చుమర్రి ఎత్తిపోతుల పథకం నుంచి ఓర్వకల్లులో నిర్మిస్తున్న పరిశ్రమలకు నీటిని తరలించే పైపులైన్ పనులను పరిశీలించేందుకు ఏ.పీ ఇండస్ట్రీస్ సెక్రెటరీ యువరాజు,జాయింట్ కలెక్టర్.కార్తీక్ అక్కడికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ముందుగా రైతులకు నీరు అందించకుండా పరిశ్రమలకు తరలించడం సరైంది కాదని ఆగ్రహించిన రైతులు,సి.పి.ఐ నాయకులు అధికారులను అడ్డుకున్నారు.ఈ ఆందోళనలో సి.పి.ఐ జిల్లా అధ్యక్షుడు రంగనాయుడు,రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.పంటలకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని,రైతుల అవసరాలను పక్కన పెట్టి పరిశ్రమలకు నీటిని మళ్లించడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులకు సాగునీరు వదిలి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.స్థితిగతులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్.కార్తీక్,సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.దీంతో పరిస్థితి కొంత సద్దుమణిగింది.

## జగ్గంపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**జగ్గంపేట, ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట తహసీల్దార్ ఆఫీస్ దగ్గర ఉన్న పాత ఎస్సి హాస్టల్ లో బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముందుగా పూలమాలతో సత్కరించిన జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావని ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే వార్డెన్ ప్రభాకర్ గారు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని ఉత్సవాలుగా జరుపుకుంటారు అని ఇటువంటి పండుగ ఎక్కడా లేదు అని అన్నారు అలాగే ఈ సందర్భంగా ప్రొఫెసర్ బోయిడి సూరిబాబు గారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంలో మనందరం ముందుకు సాగాలని కొనియాడారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ మాధురి, హాస్టల్ వార్డెన్ పెట్టా ప్రభాకర్, బాలికల హాస్టల్ వార్డెన్ రోజా, ప్రొఫెసర్ డాక్టర్ బి సూరిబాబు దళిత ప్రజాశక్తి అధ్యక్షులు మురారి రవికుమార్ మా క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు జాన్ వెస్లీ సామాజిక నాయకుడు వల్లూరి సత్యానందం టిడిపి నాయకులు మూరా సత్తిబాబు, కలవల అబ్బులు, సలాది డేవిడ్ రాజు, సబ్బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈదరపల్లి, నా.యానాం మరియు ఉప్పలగుప్తం గ్రామాల్లో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు - నివాళు లర్పించిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు





**అమలాపురం, ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని శాసనసభ్యులు గౌరవ శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈదరపల్లి, నా.యానాం మరియు ఉప్పలగుప్తం గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే గారు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అణగారిన వర్గాల విద్యా, సామాజిక సాధికారత కోసం అంబేద్కర్ గారు చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు నేడు ప్రతి సామాన్యుడికి రక్షణగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే గారు పునరుద్ఘాటించారు. సమాజంలో అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండెపూడిలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఘనంగా వేడుకలు



**అల్లవరం మండలం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గుండె పూడి పోతులవారి పేట గ్రామంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామ పెద్దలు. పూలమాలలు వేసి , కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. పోతుల సత్య దుర్గ శిరీష, అక్క చెల్లెలు స్కూల్ పిల్లలకు ప్లాంక్ లు,బుక్స్,పెన్నులు అందజేసినారు , ఈ కార్యక్రమంలో పోతుల పెదఅప్పారావు , ఎంపీటీసీ మాకే కృష్ణమూర్తి , ఎక్స్ సర్పంచులు పోతుల నాగలక్ష్మి అప్పారావు , పినిపే ప్రకాష్ , గ్రామ పెద్దలు పోతుల సత్యనారాయణ , జంగా సత్తిబాబు , పోతుల రఘు ,చొప్పల మధు, దాసరి నరసింహారావు , నక్కా సత్యనారాయణ, అయితా బత్తుల శివ, వడ్డి జాన్, పోతుల వెంకటేశ్వరరావు, వడ్డి రాంబాబు, విద్యార్థి , విద్యార్థునులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

అఖండ భూమి
బుధవారం 15-04-2026

## ఘనంగా ప్రపంచ మేధావి డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుక...!!

సి.పి.ఎం జూపాడుబంగ్లా మండల కన్వీనర్ ఎం.కర్ణ...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం,జూపాడు బంగ్లా మండలం,పారుమంచాల గ్రామంలో ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి135 వ జయంతి వేడుక ఘనంగా నిర్వహించామని అలాగే ఆయన ఆశయాలను కూడా కొనసాగించాలని సి.పి.ఎం జూపాడు బంగ్లా మండల కన్వీనర్ ఎం.కర్ణ తెలిపారు.జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో మంగళవారం రోజు ఉపాధి శ్రామికుల డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుక పురస్కరించుకొని ఆయన ఆశయాల కొరకు మనమంతా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అయినప్పటికీ ఆయన అవమానాలకు చీకటి నుంచి ఆత్మగౌరవం శిఖరాల వైపు సాగిన ఒక మహా శక్తి,డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ ఆయన జీవితం అంటరానితనం వివక్షత ఎన్నో అవమానాలకు ఆయన జీవితం మన అందరి కొరకు ధారపోశాడని దేశ సంపద ప్రజలందరికీ దక్కాలని అక్షరం ద్వారా రాజ్యాంగాంలో అందరికీ సమానంగా చేశాడని స్త్రీ,పురుషులకు సమానత్వం కల్పించి18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాడని దేశ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో చట్టాలు రూపొందించినప్పటికీ వాటిని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయినవి అనడానికి దేశంలో రాష్ట్రంలో ఆత్మహత్యలు నిరుద్యోగము వలసలు విపరీతంగా పెరిగావని అన్నారు.భవిష్యత్తులో మనమంతా ఐక్యమై అంబేద్కర్ ఆశయ సాధన కొరకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం సి.ఐ.టి.యు రాంబాబు,సుబ్బరాయుడు,సహదేవుడు,మద్దూర్ రావణ్,బి.రమణమ్మ,బాలఅంకన్న,పుల్లయ్య,నాయుడు ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు

## ధర్మవరంలో అంబేద్కర్ జయంతి సందర్బంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించగా యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో ధర్మవరం అంబేద్కర్ యూత్ జట్టు మొదటి బహుమతి సాధించగా,రవి టీమ్ రెండవ స్థానంలో, నడకుదురు పందు టీమ్ మూడవ స్థానంలో నిలిచాయి.విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.మొదటి బహుమతిగా రూ.20,000లను మహాసేన రాజేష్,రెండవ బహుమతిగా రూ.15,000లను రాజా యువసేన నారాయణ,మూడవ బహుమతిగా రూ.10,000లను యాళ్ళ రాము అందజేశారు.అనంతరం డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ పెద్దలు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొండాడ నారాయుడు,సొసైటీ ఛైర్మన్ దాసం శేషారావు,ప్రత్తిపాడు సి హెచ్ సి బొల్లు వెంకటేశ్వరరావు (చిన్నోడు),నాయకులు బొల్లు కొండబాబు,దాట్ల అప్పన్నబాబు,ఇందన యేసుబాబు,ఊటా వీరబాబు, నామడి వాల్టన్,యాళ్ళ యేసుబాబు,శ్యామ్,రాజశేఖర్,జు వ్వల సత్తిబాబు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ 136 జయంతి ఘన నివాళి: ఎస్ టి యు




**యర్రగొండపాలెం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం నవ భారత నిర్మాత రాజ్యంగా రూపకర్త భారత రత్న అవార్డు గ్రహీత బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశజ్యోతి డా??బి.ఆర్.అంబేద్కర్ గారి 136 వ జయంతి పురస్కరించుకుని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్ టి యు యర్రగొండపాలెం మండల శాఖ ఆధ్వర్యం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళి అర్పించడమైనది.ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. దేశా నాయక్ ,జిల్లా మండల గౌరవ అధ్యక్షులు డి. రామదాసు జే. వెంకటేశ్వర్లు మండల అధ్యక్షా కార్యదర్శి కే.శామ్యూల్.డి. తిరుపతి నాయక్,మాలకొండ నాయక్ పుల్లలచెరువు మండల ప్రధాన కార్యదర్శి తావర్యా నాయక్ , ఏపీ ఎన్జీవో సభ్యులైన ఎస్ కే. సుభాని , మరియు యస్. టి. యు సభ్యులైన కలాం, ప్రభాకర్,ఆంజనేయులు,రామ్మోహన్, సతీష్,వినయ్,శ్రీనివాసులు,అంకన్న,తదితర ఉపాధ్యాయులు పాల్గొనడమైనది.

## చింతలూరు,వెంకటనగరం,వాకపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించిన ప్రత్యేక అధికారి తహశీల్దార్ ఎం.సూర్యప్రభ



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిన నేపథ్యంలో ప్రత్తిపాడు మండలం చింతలూరు,వెంకట నగరం,వాకపల్లి గ్రామ పంచాయతీలకు తహశీల్దార్ ఎం.సూర్యప్రభకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించారు.గ్రామ సభకు విచ్చేసిన సందర్భంగా చింతలూరు టీడీపీ నాయకులు జంకల ఫకీర్,తూము కొండబాబు,ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు పోల్నాటి భగవాన్ తదితరులు తహశీల్దార్ సూర్యప్రభను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్యలపై చర్చించేందుకు గ్రామసభను నిర్వహించారు.అలాగే వెంకటనగరం,వాకపల్లి గ్రామాలకు కూడా ప్రత్యేక అధికారిగా ఆమెను నియమించడంతో ఆ గ్రామాల్లో కూడా గ్రామ సభలు నిర్వహించి స్థానిక ప్రజా సమస్యలపై చర్చించారు.

## ఈ నెల 16 నుంచి 22 వరకు జనాభా లెక్కల సేకరణ సిబ్బందికి శిక్షణ

తహసిల్దార్ మురళి బాబు






**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రకటించిన తేదీల్లో మూడు బ్యాచీలగా జనాభా లెక్కల సేకరణ కు పలు శాఖల సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు మండల తహసీల్దార్ మురళీబాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళ వారం జనాభా లెక్కల సేకరణ సిబ్బందికి ఈ మేరకు ఈ నెల 13 నుంచి 15 వరకు ఫస్ట్ బ్యాచ్ కి శిక్షణ ను ప్రారంభించనున్నట్లు తహసీల్దార్ మురళీబాబు తెలిపారు.2 వ బ్యాచ్ గా 16,17,18 తేదీల్లో శిక్షణ నిర్వహించగా,3 వ బ్యాచ్ గా ఈ నెల 20 నుంచి 22 వరకు నియోజవర్గ పరిధిలో ఈ జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ జనాభా లెక్కల సేకరణ సిబ్బందికి మొబైల్ యాప్ తో ఈ నెల 16 నుంచి 30 వరకు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్రధానంగా ఈ కార్యక్రమంలో భాగంగా జనాభా లెక్కల సేకరణతో పాటు ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన లో ప్రతి కుటుంబం భాగస్వా ములు కావాలని అన్నారు. ఇంటికి వచ్చిన గణన సిబ్బందికి మీ ఇండ్ల వివరాలను సక్రమంగా ఇవ్వాలని కోరారు.16 నుంచి 30 వరకు మీరే స్వయంగా మీ వివరాలను ఆన్లైన్ లో భర్తీ చేసుకోవాలని ఆయన తెలిపారు.మీ వివరాలను గోప్యంగా మరియు సురక్షితంగా ఉంచబడతాయని తహసీల్దార్ మురళీబాబు తెలిపారు.ఈ తొలి రోజు శిక్షణ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు హాజరు అయ్యారు. ఇంటింటికి వచ్చిన గణన సిబ్బందికి కుటుంబ సభ్యులు సహకరించి తమ పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మురళీబాబు తెలిపారు.

## విపత్తులు.. ప్రమాదాల వేళ ప్రాణ, ఆస్తినష్టం లేకుండా ప్రజల్ని కాపాడేవారే నిజమైన హీరోలు : ప్రత్తిపాటి

అగ్ని ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన ఉండాలి.

అగ్నిప్రమాద వారోత్సవాలు ప్రారంభించి, అగ్నిమాపక సిబ్బంది సేవలను కొనియాడిన మాజీమంత్రి.






**చిలకలూరిపేట ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నేషనల్ ఫైర్ సర్వీస్ డే సందర్భంగా నేడు (ఏప్రిల్ 14) ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు 20వ తేదీ వరకు జరుగుతాయని, ఊహించని విపత్తులు, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తినష్టం లేకుండా ఉత్తమ సేవలందిస్తున్న అగ్నిమాపక సిబ్బందే మనకు నిజమైన హీరోలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఫైర్ స్టేషన్ రోడ్ లోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.వేసవిలో అధికంగా అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశమున్నందున ప్రజలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వ్యాపారవర్గాలు అగ్నిమాపక శాఖ నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, అపార్ట్ మెంట్లు నిర్మించుకునే వారు, నిర్మాణ సంస్థలు, గుత్తేదారులు కూడా ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, అప్పుడే భవిష్యత్ లో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలకు సకాలంలో సరైన రక్షణ లభిస్తుందన్నారు. ప్రజలు వారోత్సవాల ముఖ్య లక్ష్యాన్ని గ్రహించి, అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, మాజీమున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అమరా రమాదేవి, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు , షేక్ మస్తాన్ వలి, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనలే దేశాన్ని ప్రపంచంలో మేటిగా నిలిపాయి : ప్రత్తిపాటి

అంబేద్కర్ స్ఫూర్తితోనే ఎన్టీఆర్, చంద్రబాబు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు.

అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రత్తిపాటి.

స్వయంగా బైక్ నడుపుతూ.. బాబాసాహెబ్ విగ్రహాలకు, చిత్రపటాలకు ఘన నివాళులర్పించిన మాజీమంత్రి.

టీడీపీ ఎస్సీ సెల్ ఏర్పాటుచేసిన అన్నదానం ప్రారంభించి, అన్నవితరణ చేసిన ఎమ్మెల్యే.



**చిలకలూరిపేట ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచం గర్వించే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతావనికి అందించిన మహనీయుడు, ప్రపంచమేధావి, భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, ఆయన ఆలోచనలే మనదేశాన్ని అన్నిదేశాలకు మేటిగా నిలిపాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. తన నివాసం నుంచి స్వయంగా బైక్ నడుపుతూ, స్థానిక సంజీవనగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న ప్రత్తిపాటి, రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద, కళామందిర్ కూడళ్లలోని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించి, చివరిగా స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని, బాబాసాహెబ్ చిత్రపటానికి నివాళులర్పించారు. వేడుకల్లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసిన ప్రత్తిపాటి.. ఎస్సీ సెల్ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించి, ప్రజలకు అన్నవితరణ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

**అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా**

అంటరానితనం, కులవివక్షపై అంబేద్కర్ సాగించిన పోరాటమే సమసమాజ స్థాపనకు దోహదపడిందని ప్రత్తిపాటి చెప్పారు. అంబేద్కర్ రచనా నైపుణ్యం వల్లే నేడు భారతీయులందరూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో సంతోషంగా జీవిస్తున్నారన్నారు. ఈ దేశంలో భిన్న పార్టీలు, భిన్న వాదనలు, విభిన్న మతాలున్నా.. భారతీయులంతా ఐక్యంగా ఉండటానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగమేనన్నారు. డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలుచేస్తున్న ఏకైక పార్టీ దేశంలో తెలుగుదేశం ఒక్కటేనని ప్రత్తిపాటి చెప్పారు. ఆ మహనీయుడి ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా, ఆయన స్ఫూర్తితో నాడు స్వర్గీయ ఎన్టీఆర్, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బలహీనవర్గాలకు అన్నివిధాల అండగా నిలిచారని, వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి పాటుపడ్డారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అమరా రామదేవి, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, గట్టినేని విజయ్ సాయి, ఎస్సీ సెల్ నాయకులు పంగులూరి వెంగల రాయుడు, కుల్లి చిన్నబాబు, మైల గణేష్, గణేష్, కొప్పుల జ్యోతి రత్న బాబు, జున్ను చిన్ను, పిల్లి లెనిన్, మాణిక్యాలరావు, మాజీ కౌన్సిలర్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా,కుల సంఘాలు,వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మేధావి డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్135 వ జయంతి వేడుకలు...!!

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్...!!

మహిళల కోసం తన పదవిని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

కార్మికుల కోసం పని 12 గంటల నుండి 8 గంటల వరకు సమయం తగ్గింపు కోసం కృషి చేసిన మహోనీయుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్...!!

ప్రపంచంలోనే గొప్ప విద్యావంతుడు,నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్...!!




**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లానందికొట్కూరు పట్టణంలో భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం ఎస్సీ,ఎస్టి,బీ.సీ,మైనారిటీ ఙవామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ చిత్ర పటాలతో డీజేతో అంబేద్కర్ పాటలతో,నినాదాలతో పబ్లిక్ ర్యాలీతో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం భారతరత్న,ప్రపంచ జ్ఞాని,భారత రాజ్యాంగ రూపశిల్పి,డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి గజ మాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పి.వి.రావు మాల మహానాడు కమిటీ తాలూకా అధ్యక్షులు డాక్టర్ డి.వెంకటేష్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాలు,వామపక్ష పార్టీల,కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన ఘనత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కి దక్కుతుంది అన్నారు.ఈ రాజ్యాంగం ప్రకారం భారతదేశ పరిపాలన వ్యవస్థ ప్రజాస్వామ్య బద్ధంగా నడుస్తుంది.భారతదేశంలోని అన్ని వర్గాల వారికి,కులాల వారికి,మతాల వారికి సమానంగా ఓటు హక్కును కల్పించి చట్ట సభల వైపు వెళ్లేలా పోరాటం చేసినాడు.మంగళవారం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,ఓ.బి.సి,ఈ.బి.సి,వీరందరూ విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్ సౌకర్యాన్ని పొంది సమానత్వ స్థాయిని,హోదాను పొందగలిగారంటే దానికి భారత రాజ్యాంగ కారణం.అదే విధంగా ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం సాధించడమే లక్ష్యంగా బహుజనులు పోరాడాలని పిలుపు నిచ్చారు.అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ అని పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా రాజ్యాధికారం సాధించి బడుగు బలహీన వర్గాల వారందరి సంక్షేమం కోసం పాటుపడాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మాల మహానాడు అధ్యక్షుడు డాక్టర్ డి.వెంకటేష్,మాల మహానాడు నాయకులు,అబ్రహం,బండారు.శ్రీనివాసులు,వనముల.నాగన్న,పెరు మాళ్ళ.మధు,ఏసురత్నం,అరే.రాజు,దేవ రాజశేఖర్,మాధవరం.రంగస్వామి,చెరుకు.నడిపెన్నా తలారి.నాగరాజు లాయర్ విజయకుమార్,బాలస్వామి నంద్యాలజిల్లా ఎం.ఎస్.పి అధ్యక్షులు కోట.ప్రభాకర్ మాదిగ,నందికొట్కూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జయన్న.మాదిగ పరిమళ.రాజు మాదిగ,కళాకర్,నందికొట్కూరు బిఎస్పి అధ్యక్షులు గద్దల.లాజర్,సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వరరావు,సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు నరసింహులు,సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు నందికొట్కూరు ముస్లిం మైనార్టీ నాయకులు జాకీర్,జమీల్,రబ్బాని,ఎస్.డి.పి.ఐ జిల్లా అధ్యక్షులు రహిమాన్,అవాజ్ కమిటీ నాయకులు రెహ్మాన్,సి.పి.ఐ (ఎం.ఎల్ మాస్ లైన్)నాయకులు అర్లప్ప,కె.వి.పి.ఎస్ జిల్లా నాయకురాలు కే.రంగమ్మ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మజీద్ మియా,మాదిగ ఎంప్లాయిస్ సమాఖ్య నాయకులు గాంధీ,తదితరులు పాల్గొన్నారు.

## గౌతమి హై స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ రెండవ వార్షికోత్సవ వేడుకలు




**యర్రగొండపాలెం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** స్థానికంగా వినుకొండ రోడ్డులో ఉన్న శ్రీ గౌతమి హై స్కూల్ నందు ఘనంగా గ్రాడ్యుయేషన్ మరియు రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రిన్సిపాల్ జి త్రిపురారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా శ్రీ గౌతమి విద్యా సంస్థల చైర్మన్ శ్రీ కనుమర్ల గుండా రెడ్డి గారు, నలంద స్కూల్ కరస్పాండెంట్ పద్మజ గారు, చైతన్య స్కూల్ కరస్పాండెంట్ వీరాచారి గారు హాజరయ్యారు. యూకేజీ చదువుతున్నటువంటి చిన్నారులకు ఫస్ట్ క్లాస్ ప్రమోట్ అయిన సందర్భంగా వారికి, ఐదవ తరగతి కంప్లీట్ చేసి ఆరవ తరగతిలో అడుగు పెడుతున్న సందర్భంగా ఆ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవ వేడుకలలో చైర్మన్ కరుమర్ల గుండా రెడ్డి గారు మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైన విద్యార్థిని విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాధాన్యతను, తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలపై పెట్టాల్సిన బాధ్యతలను గుర్తు చేశారు. నలంద స్కూల్ కరస్పాండెంట్ పద్మజా గారు మాట్లాడుతూ స్కూల్లో ఉన్నటువంటి చిన్నారులకు ఆలనా పాలనతో పాటు విద్యాబుద్ధులు నేర్పించడంలో టీచర్ల యొక్క పాత్ర అద్భుతమైనది అని టీచర్లను కొనియాడారు. చైతన్య స్కూల్ కరస్పాండెంట్ వీరాచారి గారు మాట్లాడుతూ విద్య అనేది ఒక ఆయుధంలా ఉంటుంది. విద్యార్థిని విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు అదేవిధంగా శ్రీ గౌతమి యాజమాన్యం వారు మన ఎర్రగొండపాలెం లో కేజీ నుంచి పీజీ విద్య వరకు విద్యను ఏర్పాటు చేయడం జరిగినది ఈ చుట్టుపక్క ప్రాంతాల వారికి ఒక మంచి అవకాశం అని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి క్లాస్ నందు ఫస్ట్ ర్యాంక్ మరియు సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. వార్షికోత్సవ వేడుకలకు ముందుగా నిర్వహించినటువంటి గేమ్స్ లో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు అందరూ ఆటపాటలతో డాన్సులు వేస్తూ వచ్చినటువంటి తల్లిదండ్రులని విద్యార్థులను ఆనందించే విధంగా వారు స్టేజ్ పైన అలరించారు. అనంతరం గౌతమి స్కూల్ యాజమాన్యం వారు స్టాఫ్ అందరినీ సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవిబాబు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గాల్ రెడ్డి స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ రియాజ్ మరియు టీచర్స్ అందరూ పాల్గొన్నారు.

# బి.అర్.అంబేద్కర్ 135 వ జయంతి.

**యానం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగం సృష్టికర్త-ప్రపంచ మేధావి,బడుగు- బలహీన వర్గాల ఆశాజ్యోతి,కుల నిర్మూలన అభ్యున్న తికి నాందిపలికిన మహోన్నత వ్యక్తి డా.బి.అర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు యానం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. యానాం పాత బస్టాండ్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి, గోపాల్ నగర్ లో అంబేద్కర్ విజ్ఞాన్ భవన్,టాక్సీ యూనియన్, మెట్టకూరు,కనకాల పేట,భీమ్ నగర్, సిద్ధార్థ నగర్,వికాస్ కాలనీ,ఫరంపేట, దరియాలతిప్ప తదితర గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళు లర్పించిన గొల్లపల్లి శ్రీనివాస అశోక్...ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ రాంజీసక్పాల్- భీమాబాయి సక్పాల్ దంపతులకు 1891 ఏప్రియల్ 14న మధ్యప్రదేశ్ లోజన్మించారని... భారతరాజ్యాంగ నిర్మాతలలో అంబేద్కర్ ఒకరని, అంబేద్కర్ ప్రసిద్ధ రాజకీయ నాయకుడు, న్యాయవేత్త,బౌద్ధ కార్యకర్త,తత్వవేత్త, చరిత్రకారుడు, రచయిత,పండితులు, సంపాదకులు.. అంబేద్కర్ తన జీవితాంతం అంటరానితనం వంటి సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి దళితులు ఇతర సామాజికంగా వెనుకబడిన తరగతుల హక్కుల కోసం పోరాడారని, కులం పునాదులమీద ఒక జాతినిగాని నీతిని గాని నిర్మించలేమని ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడని నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు నాపేరుతో పార్టీలు-సంఘాలు పెట్టిన వాళ్లంతా నా వారసులు కారని నా-సిద్ధాంతాన్ని ఆచరించి అనుసరించిన వాళ్లే నా నిజమైన వారసులని చెప్పిన మహెన్నత వ్యక్తి అంబేద్కర్ అని జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్ లో అంబేద్కర్ భారతదేశ మొదటి న్యాయ వ ం ం ( తి ౧ ా నియమితులయ్యారనిఅంబేద్కర్ మరణా నంతరం 1990లో భారతదేశ





అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందని ఈ సందర్భంగా గొల్లపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాస అశోక్, ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా,సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కొయ్య చిట్టి రాజు,వరద రాజన్, ట్రాఫిక్ ఎస్సై-తిరునా వక్కరసు,కొంకే రవి, దళిత నాయకులు పందు సిద్దార్ద్ కుమార్, ప్రముఖ న్యాయవాది కమిడి విజయ్ కుమార్,అర్ధాని దినేష్ సబ్బతి లోకేశ్వరరావు, సబ్బతి లోకేష్,గిడ్డి బలరాం,అలెక్స్, జీవన్,కనకాలరాజు, కాకి నాగేశ్వరరావు, దంగుడు బియ్యం సత్యనారాయణ, మోటూరి రాజ్ కుమార్ లంకే లోవరాజు, దుగ్గుదూర్తి అనిత శ్రీ,పెట్టా హరి,కృపా వతి,లక్ష్మి,కొల్లు ప్రసాద్,ఆలీషా,పెసింగి రాంబాబు,బలగం గణేష్,శామ్యూల్, రేకాడి ఆదినారాయణ,వెంకన్న,మరియు దళిత నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్... జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### అంబేద్కర్ స్మారక మందిరం కాంస్య విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్, జ్యోతుల నవీన్

**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట అంబేద్కర్ నగర్ లో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జై భీమ్ యూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో నిర్వహించి సహబంతి భోజనాలతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ స్మారక మందిరం, కాంస్య విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కారణంగానే నేడు దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని అంబేద్కర్ ని ఒక కులానికో, ప్రాంతానికో పరిమితం చేయడం సరికాదని, దేశంలోని బడుగు బలహీన వర్గాల



ప్రజలంతా అంబేద్కర్ వారసులేనన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కారణంగానే ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. హక్కులు పొందుతున్నారు. విద్య ద్వారా మాత్రమే అసమానతల నిర్మూలన సాధ్యమని భావించి ఉన్నత చదువులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని దేశంలోని ప్రతి ఒక్కరికీ విద్య సహా అన్ని హక్కులు అందాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ రచనకు వచ్చిన అవకాశాన్ని బడుగు బలహీన వర్గాల వారి బతుకుల్లో వెలుగులు నింపడం కోసం ప్రత్యేక ప్రాధాన్యమిచ్చారు. కూటమి ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పిస్తుందని మీరు చక్కగా చదువుకుంటే డిఎస్సి లో గాని, నక్కపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న స్టీల్ ప్లాంట్లో గాని ఇంకా అనేక రకాల ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని ఎమ్మెల్యే అన్నారు. రేపు రాబోయే డిసెంబర్ లో అంబేద్కర్ వర్ధంతి నాటికి అంబేద్కర్ స్మారక



మందిరం, కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడమే కాకుండా లైబ్రరీ కూడా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ఈ భవనానికి మూడు లక్షల రూపాయలు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, గెద్దాడ సత్యవేణి, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, అనుకుల శ్రీకాంత్, తూము కుమార్, వేములకొండ జోగారావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి గణేష్, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, సాంబత్తుల రాజేష్, అధిక సంఖ్యలో జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో అందరం పునరంకితమవుదాం అంబేద్కర్ జయంతి వేడుకల్లో...రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు



**కాకినాడ జిల్లా గండేపల్లి ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,అట్టడుగు వర్గాలకు సమానత్వం సాధించడం కోసం, స్వేచ్ఛ, సమానత్వాలను అందించే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సదా ఆచరణీయం, సదా మనకు మార్గదర్శకం అని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గండేపల్లి మండలం గండేపల్లి, సింగరం పాలెం గ్రామాలలో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ తో కలిసిఆయనపాల్గొన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



మోహనరావు మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త, తత్వవేత్త, రాజనీతి కోవిదులు, మన దేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పించుకొనే అదృష్టం తనకు కలగడం గొప్ప అదృష్టంగా మోహనరావు పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి తన కలం ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి దిశా,దశ నిర్దేశం చేసే రాజ్యాంగాన్ని,చెక్కుచెదరనటువంటి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. భారతదేశ రాజ్యాంగానికి ఉన్నటువంటి గొప్పదనం మరే దేశ రాజ్యాంగానికి లేదన్నారు.అస్పృశ్యతకు గురైనా వెరవకుండా గొప్ప విద్యావంతుడిగా లండన్ ఎకనామిక్స్ స్కూల్లో చదువుకుని ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టా అందుకున్న మహోన్నత శక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. సమానత్వం ఉండాలి, సమ సమాజం కావాలి, అందరూ స్వేచ్ఛగా, సౌభ్రాత్రత్వంతో బ్రతకాలనే లక్ష్యంతో ఆయన రాజ్యాంగాన్ని అందించారన్నారు. నేడు అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే ఆయన ఇచ్చిన రాజ్యాంగం వల్లే అని ప్రశంసించారు. అందరికీ సమానంగా ఓటు హక్కుని ఇచ్చి ప్రభుత్వాలు సరిగ్గా పనిచేయకపోయినా, ఐదు సంవత్సరాలకు ఒకసారి వారిని గద్దె దించేలా, మరొకరిని ఎన్నుకునేలా ప్రజల చేతుల్లోనే అధికారం పెట్టారని, అదే ప్రజాస్వామ్యమని, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగంగా గణతికెక్కిందని ప్రశంసించారు. ఆయన అందించిన బోధించు సమీకరించు, పోరాడు, నిత్య ఆచరణీయమన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అంబేద్కర్ ఆశయ సాధనలోనే ముందుకు వెళుతుందన్నారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు 1990లో నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఉన్న సందర్భంలో వీపీసింగ్ ప్రధానిగా ఉన్న సందర్భంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వాలి అని డిమాండ్ చేసి భారత ప్రభుత్వం భారతరత్న అందించేలా చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని గుర్తు చేశారు. అలాగే పార్లమెంటులో మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఈ రెండు గౌరవాలు ఎన్టీ రామారావు నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఉన్నప్పుడే జరిగాయని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ సదా బడుగు, బలహీన వర్గాలు, దళితుల పక్షాన నిలిచి ఉంటుందని ఆయా సందర్భాలను ఉదహరించారు. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో భాగస్వామ్యాన్ని కల్పించిన అంశాలను ప్రస్తావించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో అందరం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, చంద్రు బ్రహ్మరాజు, సింగరంపాలెం గ్రామ టిడిపి నాయకులు, దళిత నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజేష్ నాయుడు కుటుంబానికి అండగా ఉంటాం మాజీ ఎమ్మెల్యే,బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి...!!

### కుటుంబ సభ్యున్ని కోల్పోయాం అని కన్నీళ్లు పెట్టిన నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి...!!

### ఈ రోడ్డు ప్రమాదంలో నమ్మకస్తుడిని కోల్పోయాం అన్న భాధగా ఉంది...!!

### - మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి...!!

**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టీ.డీ.పీ సీనియర్ నాయకులు బైరెడ్డి.రాజశేఖరరెడ్డి పి.ఏ గా గత 20 ఏళ్లుగా ఉంటున్న రాజేష్ నాయుడు (39) సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ప్రమాదంలో బైరెడ్డి.రాజశేఖరరెడ్డి డ్రైవర్ బ్రహ్మంకు తీవ్ర గాయాలు కాగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.బైరెడ్డి పి.ఏ రాజేష్ నాయుడు,బైరెడ్డి డ్రైవర్ బ్రహ్మంలు సోమవారం మోటార్ బైక్ పై రాజేష్ నాయుడు అమ్మమ్మ (అవ్వ గారి ఊరు) గూడూరు గ్రామంలోని జాతరకు వెళ్లారు.తిరుగు ప్రయాణంలో సోమవారం రాత్రి11.20 గంటల సమయంలో కె.నాగలాపురం గ్రామంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద మోటారు బైక్ స్లో చేయడం,అప్పటికే వెనుక లోడ్ తో కర్నూలు వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి మోటారు బైక్ ను ఢీ కొట్టడం వల్ల ఇద్దరు క్రింద పడడం,బ్రహ్మం ఒక వైపు క్రింద పడగా,రాజేష్ నాయుడు లారీ క్రింద పడడం వల్ల అక్కడి కక్కడే మృతి చెందారు.సి.బెళగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన రాజేష్ నాయుడు పాత్రికేయుడుగా పని చేస్తూ బైరెడ్డి.రాజశేఖరరెడ్డికి నమ్మకస్తుడిగా మారి,విలేకరి వృత్తి మానుకొని బైరెడ్డి పి.ఏ గా ఉంటున్నారు.రోడ్డు ప్రమాదం తెలుసుకున్న నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి తీవ్ర ఆందోళనకు గురై ఉటా ఉటీనా




న్యూఢిల్లీ నుంచి వచ్చి మంగళవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన రాజేష్ నాయుడు భార్య,ఇద్దరు పిల్లలను అతుక్కొని కన్నీళ్లు పెట్టి మీకు తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా నంద్యాల ఎం.పీ,డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మా కుటుంబంతో కలిసి ప్రయాణిస్తూ,నాన్నకు నాకు చేదోడు వాదోడుగా ఉంటున్న రాజేష్ నాయుడు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మనలను విడిచి వెళ్లిపోయారన్న వార్త నన్నెంతో కలచివేసిందని,ఈ లోటు మాటల్లో చెప్పలేనిదని,ఇది నా కుటుంబ సభ్యుడిని కోల్పోయినట్లే ఉందని,ఆయన లోటు ఎప్పటికీ భర్తీ కాలేనిదని,దేవుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ...వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు.మంచి నమ్మకస్తుడిని - మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి అన్నారు.గత 20 ఏళ్లుగా తనకు పి.ఏ గా పనిచేస్తూ తన కుటుంబ సభ్యుల్లో ఒకరిగా మంచిగా,అత్యంత నమ్మకంగా రాజేష్ నాయుడు ఉండేవారని,నాయుడు మరణం ఎంతో భాధేస్తోందని,ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని,వారిని తాము ఆధుకుంటామని మాజీ ఎమ్మెల్యే,టీ.డీ.పీ సీనియర్ నాయకులు బైరెడ్డి.రాజశేఖరరెడ్డి భరోసా ఇచ్చారు.రాత్రి వేళల్లో బైక్ ప్రయాణం మంచిది కాదని తాను పదే,పదే,చెప్పేవారమని,తనను,తన కుటుంబాన్ని ఈ ప్రమాద సంఘటన తీవ్ర కలిసి వేసిందన్నారు.ప్రముఖ పారిశ్రామికవేత్త బైరెడ్డి.విష్ణువర్ధన్ రెడ్డి,మృతుడు రాజేష్ నాయుడు సమీప బంధువు,కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు కూడా ఆసుపత్రి వద్ద నాయుడు పార్థివదేహానికి నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి,మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి వెంట వెళ్లి నివాళులు అర్పించారు.

## మద్దిబోయిన వెంకటేష్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి




**చిలకలూరిపేట ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ కుమారుడు మద్దిబోయిన వెంకటేష్ 26వ పుట్టినరోజు సందర్భంగా, వారి స్మారకార్థం చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక రైతు బజార్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వారి చిత్రపటానికి నివాళ్ళు అర్పించి, అనంతరం కేక్ కటింగ్ చేసి, అంగవైకల్యం వున్న పేద ప్రజలకు మూడు ట్రై సైకిలను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం, మంచినీటి చలివేంద్ర కేంద్రంను ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు , టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ , ఆర్క్ హాస్పిటల్ డాక్టర్ సిహెచ్ రామక్రిష్ణ, ఆడిటర్ ప్రసాద్, లీలా శ్రీనివాస్, మద్దిబోయిన వెంకటేష్ స్నేహితులు, టీడీపీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం: ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బార్ అసోసియేషన్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా జడ్జి గంధం సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి జడ్జి గంధం సునీతతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి, సీనియర్ న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి గంధం సునీత మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు అపూర్వమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ వంటి అంశాల్లో ఆయన చూపిన దారిని నేటి తరాలు అనుసరించాలని సూచించారు. రాజ్యాంగం ప్రతి పౌరునికి ఇచ్చిన హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు న్యాయవాదులకు మార్గదర్శకమని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. న్యాయ వ్యవస్థలో న్యాయం అందరికీ చేరేలా కృషి చేయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, ట్రైనీ లాయర్లు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. చివరగా స్వీట్లు పంచుకుని వేడుకలను ఆనందంగా ముగించారు.

## చెక్క బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**తుగ్గలి ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** చెక్క బ్రదర్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి చెక్క శ్రీను, చక్కరాజు, చక్కా పకీరప్ప పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన, లిఖిత రాజ్యాంగం. భిన్నత్వంలో ఏకత్వం, ప్రాథమిక హక్కులు, లౌకికవాదం మరియు సామాజిక న్యాయానికి ఇది ప్రతీక. 140 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసి, దేశ సమగ్రతను కాపాడుతోందనీ కొనియాడారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో గ్రామాభివృద్ధికి కట్టుబాటు తుగ్గలిలో గ్రామసభ



**తుగ్గలి, ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి గ్రామ పంచాయతీ సచివాలయంలో ఈరోజు గ్రామసభను పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ముఖ్య అతిథి స్పెషల్ ఆఫీసర్, తహసిల్దార్ రవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామంలో పరిశుభ్రత, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా 24 గంటలలో ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనముగా అంబేడ్కర్ జయంతి




**గండేపల్లి ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 జయంతి కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్ పాల్గొని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలనేసి ఘన నివాళు లర్పించి అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త, న్యాయనిపుణుడు మరియు ఆర్థికవేత్త. మహర్ కుటుంబంలో జన్మించి, తీవ్ర వివక్షను ఎదుర్కొని, ఉన్నత విద్యనభ్యసించి దళితులు, మహిళలు మరియు కార్మికుల హక్కుల కోసం పోరాడారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 14 ఏప్రిల్ 1891న మధ్యప్రదేశ్‌లోని 'మహు'లో రాంజీ మలోజీ సక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ సంతానంగా జన్మించారు. కొలంబియా యూనివర్సిటీ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకానమిక్స్‌లో డాక్టరేట్లు పొందిన అత్యంత విద్యావంతుడు. కుల వివక్షకు వ్యతిరేకంగా 'బహిష్కృత హితకారిణి సభ' స్థాపించి, దళితుల హక్కుల కోసం మహద్ సత్యాగ్రహం నిర్వహించారు. స్వతంత్ర భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే సూత్రాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. 1956 అక్టోబర్ 14న లక్షలాదిమంది అనుచరులతో కలిసి బౌద్ధమతాన్ని స్వీకరించారు 6 డిసెంబర్ 1956న ఢిల్లీలో కన్నుమూశారు. ఆయన సేవలకు గానూ 1990లో 'భారతరత్న' పురస్కారం లభించింది. 'ది బుద్ధ అండ్ హిస్ ధమ్మ', 'అన్నిహిలేషన్ ఆఫ్ కాస్ట్'. అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ముత్యాల దుర్గారావు బిక్కిన కృష్ణ పులి వెంకన్న ఫిషర్ మాన్ సొసైటీ అధ్యక్షులు పాకా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

బుధవారం 15-04-2026

## యువ నాయకత్వం జనసేన వైపు: కర్రి సూర్య మణికంఠ నిర్ణయం



**గోకవరం, ఎప్రిల్ 14;(అఖండ భూమి న్యూస్)** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్న సంకేతంగా ఎం.కె. టీం అధినేత కర్రి సూర్య మణికంఠ జనసేనలో చేరాలని తీసుకున్న నిర్ణయం కనిపిస్తోంది. యువతలో పెరుగుతున్న రాజకీయ చైతన్యానికి ఇది నిదర్శనంగా భావిస్తున్నారు. మణికంఠ, జగ్గంపేట జనసేన ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్‌ను కలవడం ద్వారా తన రాజకీయ అడుగులకు శ్రీకారం చుట్టారు. ఈ సమావేశం గోకవరం ప్రాంతంలో జనసేన పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకురానుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. యువతే రాజకీయాల్లో మార్పుకు నాంది పలకగలదని, అదే దిశగా మణికంఠ నిర్ణయం తీసుకున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పట్ల యువతలో పెరుగుతున్న ఆకర్షణ ఈ చేరికల ద్వారా స్పష్టమవుతోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్..ఎమ్మెల్యే గిత్త...!!

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్..!!

స్త్రీ,పురుషులకు సమాన స్వేచ్ఛ స్వాతంత్రం,కోసం పోరాడిన మహనీయుడు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

మహిళల కోసం తన పదవిని త్యాగం చేసిన గొప్ప దార్శనికుడు..డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో మిద్దూరు రోడ్డులోని మరియు మున్సిపల్ కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుక పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ సమాజంలో అసమానతలను రూపుమాపి,ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ,సమాన హక్కులు కల్పించిన దార్శనికుడు,భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ విద్య,పోరాటం,సమీకరణ అనే ఆయన నినాదాలను స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ నిర్మాణం దిశగా అడుగులు వేద్దాం అన్నారు.మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుక సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాం౹ద.సురేంద్రనాథ్ రెడ్డి,మరియు పట్టణ నాయకులు,కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది

## అంబేద్కర్ స్మారక మందిరం, కాంస్య విగ్రహం త్వరగా పూర్తవ్వాలని ప్రార్థన నిర్వహించిన పాస్టర్ స్టీఫెన్, పాస్టర్ సుదర్శన్ రావు




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** స్థానిక అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ స్మారక మందిరం, కాంస్య విగ్రహం శంకుస్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా నిర్వహించారు.జగ్గంపేట స్థానిక సెయింట్ పాల్ లూథరన్ రెవరెండ్ స్టీఫెన్, జగ్గంపేట హిజ్ మినిస్ట్రీస్ సెక్రటరీ పాస్టర్ సుదర్శనరావు కాంస్య విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొని కట్టడము త్వరగా పూర్తవ్వాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల కోసం, అణగారిన వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించి బహుజనుల అభ్యున్నతికి కృషి చేసిన ప్రపంచ మేధావి అంబేద్కర్ జగ్గంపేట లోని స్మృతి వనం ఆ ప్రభువు కృపతో తొందరగా పూర్తవాలని కోరుకున్నట్టు తెలియజేశారు.

## సుబ్బారావు నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఫ్రెండ్స్ యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినఅంబేద్కర్ యొక్క 135వ జయంతి కార్యక్రమం.





**రాజమహేంద్రవరం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పార్లమెంటు కోఆర్డినేటర్ టీకే విశ్వేశ్వర రెడ్డి నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళి జిల్లా మహిళా అధ్యక్షురాలు మోత శారద రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ జనరల్ సెక్రటరీ సిండియా రాణి యూత్ అధ్యక్షులు దెయ్యాల రాజు అంబేద్కర్ గారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచినారు ఈ సందర్భంగా పేద విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు మరియు పేద మహిళలకు 50 మందికి చీరలు పంచి పెట్టినారు వచ్చిన వారందరికీ స్వీట్స్ పంచి పెట్టినారు ఈ సందర్భంగా ఏర్పాటైన మజ్జిగ చలివేంద్రాన్ని టీకే విశ్వేశ్వర రెడ్డి ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఫ్రెండ్స్ యూత్ సర్కిల్ దెయ్యాల రాజు సభ్యులు దుర్గాప్రసాద్ దెయ్యాల కృష్ణ ఎస్ సత్తిబాబు డి సత్తిబాబు ఎం సీత సాయి పి చిన్నబ్బులు నాయకులు దెయ్యాల చక్రం గల్లా సత్యనారాయణ దళాల బుజ్జి పి పెద్దబ్బులు పి బాబు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ వీరభద్రరావు నగర బ్లాక్ వన్ అధ్యక్షులు బర్రె సుబ్రమణ్యం తాళ్లూరి విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం అగ్నిమాపక కేంద్రం నందు అగ్నిమాపక వారోత్సవాలు ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహిస్తారు. 1944 ముంబై ఓడరేవులో జరిగిన అగ్ని ప్రమాదానికి అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పిస్తూ గోడ పత్రాలను ప్రదర్శించి అగ్ని ప్రమాదాల నివారణకు,తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించడం,విద్యార్థులకు, పౌరులకు మాక్ డ్రిల్స్ ద్వారా ప్రాథమిక సూత్రాలు నేర్పించడం ఈ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ హాస్పిటల్ అసిస్టెంట్ సూపర్నెంట్ వి శివానంద్ మరియు సూపరింటెండెంట్ మాల్యాద్రి,వెంకటేశ్వర్లు,కోటేశ్వరరావు,రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ అంటే అణగారిన వర్గాల ఆత్మగౌరవం

జయంతి వేడుకల్లో కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** సమత యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు, టిడిపి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి, షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మర్రి బాబ్జి, రాచపల్లి ప్రసాద్ తదితర నాయకులు స్థానిక మల్లికార్జున నగర్ వద్దనున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో ఇంకా ఉన్న అసమానతలను తొలగించాలంటే అంబేద్కర్ చూపిన విద్య, సంఘటితం, పోరాటం అనే మార్గాన్ని యువత అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ భావజాలం ఒక వర్గానికి మాత్రమే కాకుండా మొత్తం దేశానికి మార్గదర్శకమని, ఆ ఆలోచనలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. మర్రి బాబ్జి మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాలు సమాజానికి శాశ్వత దిక్సూచి అని తెలిపారు. రాచపల్లి ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వల్లే దేశంలో సమాన హక్కులు అందరికీ లభించాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బూర రమేష్ ప్రసాద్, చింతా అనిల్ బాబు, దియ్యన ఠాగూర్, మారే వెంకటేశ్వరరావు, కేతా రామారావు, గిడ్డి నరసింహారావు, మిట్టపెల్లి వెంకటేష్, డి అమృత రావు, గద్దం జేసుదాసు, మెరుపు శ్రీను, టీవీ రమేష్, మద్దా విజయ్ బాబు, నొక్కు సత్యనారాయణ, దిరిసిన చిరంజీవి, యరేటి రాజారావు, కె. సుధాకర్, సాధనాల చంటి, ఎస్ రామకృష్ణ. కె. ప్రవీణ్, ఎస్ దుర్గాప్రసాద్, రేవాడ సత్యనారాయణ, బి. హర్ష, పసుపులేటి బాబి, వీరవిల్లి దుర్గాప్రసాద్, జె సుబ్బారావు, నక్కా సురేష్, పి. సింగ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది



**ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ పండుగను మహనీయుల జయంతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు యువతీ యువకులు మహిళలు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ మంద నాగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ద్వారానే సాంఘిక అసమానతలు తొలగిపోయి ఆత్మ గౌరవంతో జీవించే వెసులుబాటు ఉంటుందని బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని వారి పోరాటాన్ని త్యాగాన్ని గుర్తు చేసుకొని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల తహసిల్దార్ ప్రసాదు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు అని అందరు హక్కుల కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ముఖ్యంగా మహిళల కోసం వెనకబడిన తరగతుల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి పోరాడారు దాని ఫలితంగానే ఈనాడు స్వేచ్ఛ సమానత్వం పొందుతున్నామని తెలియజేశారు. మండల ఎస్పై మేడ ప్రసాదు ఎంపీడీవో జమాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించాలని లింగ వర్ణ వర్గ భేదాలు లేకుండా ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామి వ్యవస్థకు బలమైన పునాదులు వేశారని వారి యొక్క దీర్ఘ దృష్టిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు అధికారులు ఎంఈఓ ఎంపీఓ ఏఎస్ఐ దేవసింగ్ ప్రజాప్రతినిధులు నిర్వహణ కమిటీ సభ్యులు బూర్గంపాడు మండల ఎక్స్ జెడ్పిటిసి మెంబర్ భూపాల నరసింహారావు కెవి రమణ దీపంగా రమణయ్య వెంకటేశ్వర్లు ఎరుగు ఈశ్వరరావు ఇలుగు ఈశ్వరరావు భజన సతీష్ శనగ కిరణ్ కేసు పాక ప్రవళిక తోకల శ్రీనివాసరావు బర్ల నాగమణి గుద్దేటి ప్రవీణ్ కుమార్ సాలయ్య కోట రమేష్ భజన ప్రసాదు గంగపురి చందా శేఖర్ బర్ల ముత్యం నాగేశ్వరరావు కొమ్మరపల్లి నాగరాజు గంజి బలరాం పెరుమల రాంబాబు తోకల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

దళితులు క్రిస్టియన్ మతం తీసుకుంటే రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పునః సమీక్షించాలి

వాడవాడలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఉభయ రాష్ట్రాల బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు

మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు, రాజమండ్రి పార్లమెంటరీ ఇంచార్జ్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్





**రాజమహేంద్రవరం; ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ సంఘం జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరావు పేర్కొన్నారు. మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాజమండ్రి నగరంలోని పలు ప్రాంతాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉభయ రాష్ట్రాల బీసీ సంఘం జేఏసీ చైర్మన్ మార్గాన్ని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి హాజరయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసి వెంకటరావు ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ సంఘం జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుందని వివరించారు. దళితులు క్రిస్టియన్లు క్రైస్తవ మతం తీసుకుంటే రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను పునః సమీక్షించాలని కోరారు. అలాగే క్వారీ మార్కెట్ టీవీ రోడ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరగట్టి దుర్గా ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితం మెడికల్ క్యాంపు తో పాటు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక సువిశేష పురం లో కొల్లి వినయ్ ఆధ్వర్యంలో భారతరత్న ట్రాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. 46 వార్డు మురళీకృష్ణ ఆధ్వర్యంలో రామదాసు పేటలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే 49 వ వార్డు వైఎస్ఆర్సిపి స్టేట్ ఎస్సీ సెల్ నాయకులు గారా చంటి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్థానిక 50 వార్డు లాలాచెరువులో గుత్తుల హర్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్థానిక కంబాలచెరువు హైటెక్ బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ జేఏసీ సంఘం చైర్మన్ మార్గాని నాగేశ్వరావు మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి జరుగుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించారని అన్నారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలో విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన పాలనలో బడుగు బలహీన వర్గాలకు చదువుకునేందుకు అవకాశాలు కల్పించారని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వాడవాడల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు దళితులు క్రిస్టియన్లుగా మారితే రిజర్వేషన్లు వర్తించవు అని ఇచ్చిన తీర్పుపై పునః సమీక్షించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే , రౌతు ప్రకాష్ రావు, మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ మేధావి అని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్యం రాజ్యాంగంగా వెలుగొందుతుందని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడని అన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ స్టేట్ అధికార ప్రతినిధి రజనీకాంత్, వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నాయకులు సుందర్ సింగ్, గుడాల ప్రసాద్, సురేష్, శివ, విజయ్, వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, వైఎస్ఆర్సిపి సిటీ సెల్స్ అధ్యక్షులు పోలు విజయలక్ష్మి, పీత రామకృష్ణ, బిల్డర్ చిన్న, చోటా ఖాన్, వైఎస్ఆర్సిపి స్టేట్ గాండ్ల తెలుకుల కార్పొరేషన్ వింగ్ అధ్యక్షురాలు సంకీస భవాని ప్రియ, వైఎస్ఆర్ సీపీ స్టేట్ ప్రచార కమిటీ సెక్రటరీ కృష్ణవేణి, వైసిపి నాయకులు త్రినాథ్, దూలం ప్రసాద్, సతీష్ రెడ్డి, మునీశ్వరరావు, పులి సాగర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో కప్పట్రాళ్ల గ్రామం ఆదర్శం

లండన్ పీహెచ్‌డీ విద్యార్థి భవిక ప్రశంసలు





**దేవనకొండ ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** కప్పట్రాళ్ల గ్రామాన్ని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ పీహెచ్‌డీ అని విద్యార్థిని భవిక, జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మాధురి కలిసి సందర్శించారు.గ్రామంలోని రంగస్వామి పొలాన్ని పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అధ్యయనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ చక్రాన్ని పరిశీలించి, రైతులు విత్తనాల ఎంపిక మరియు సాగు విధానాల గురించి వివరించారు.ఈ సందర్భంగా పొలంలో మహాగని మరియు టెంకాయ మొక్కలను నాటడం జరిగింది. అలాగే పిఎండిఎస్ విధానంలో విత్తనాలను వేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పెంచుతున్న మామిడి, సపోటా తోటలను కూడా సందర్శించారు.భవిక మాట్లాడుతూ, గ్రామంలోని రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారని అభినందించారు. సే ట్రీస్ వంటి సంస్థల సహకారంతో ఆగ్రో ఫారెస్ట్రీ తోటలను అభివృద్ధి చేస్తున్న విధానం ప్రశంసనీయం అని తెలిపారు.అనంతరం ప్రకృతి వ్యవసాయాన్ని ఆదర్శంగా అమలు చేస్తున్న రంగన్న దంపతులను సన్మానించారు.తరువాత గ్రామ జ్యోతి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో లిగ్రామాన్ని దత్తత తీసుకున్న ఆకే రవికృష్ణ ఐపీఎస్ తో వర్చువల్ గా సమావేశమయ్యారు.ఆయన మాట్లాడుతూ కప్పట్రల గ్రామం పూర్తిగా ప్రకృతి వ్యవసాయ గ్రామంగా మారాలని తన ఆకాంక్ష అని తెలిపారు. ప్రతి రైతు ఈ పద్ధతులను అనుసరించాలని పిలుపునిచ్చారు.ఇప్పటివరకు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించారు. మహిళా సంఘాల ద్వారా ఈ విధానాన్ని మరింత ప్రోత్సహించాలని సూచించారు.జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మాధురి మాట్లాడుతూ,కప్పట్రాళ్లలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలని కోరారు.త్వరలో బీఆర్‌సీ సెంటర్‌ను ప్రారంభించి, రైతులకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ కషాయాలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. శాఖ నుంచి అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఫుడ్ బాస్కెట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పొదుపు మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వేసవికాలంలో పిఎండిఎస్ విధానాన్ని ప్రతి రైతు పాటించాలని, ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు ఆర్థికంగా మరియు ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు.చివరిగా కప్పట్రాళ్ల మల్లికార్జున చీని తోటను పరిశీలించారు. అగ్రో ఫారెస్ట్రీ మోడల్లో చినితోటను అద్భుతంగా సాగు చేస్తున్నారని అభినందించారు. అంతర్ పంటలు వేసుకొని అధిక దిగుబడులు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ జ్యోతి సీఈఓ నారాయణ, మండల టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, గ్రామ సంఘ నాయకులు భవాని, అంజనమ్మ, విజయమ్మ, గ్రామ జ్యోతి కోఆర్డినేటర్ చింతమాను రవికుమార్, చాకలి లక్ష్మన్న, ఎర్ర కౌలుట్లయ్య, పాపన్న, దోసకాయ లింగన్న, ఐసిఆర్‌పి రాముడు, సిబ్బంది సుధాకర్, సుంకన్న, ఎంటి సుధాకర్, డి ఎం ఎం టి రంగస్వామి, న్యూట్రిషన్ సిబ్బంది గౌతమి, ప్రసుద తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే ధ్యేయం: గొలుగొండ, కృష్ణదేవిపేటల్లో అత్యాధునిక పోలీస్ స్టేషన్ల ప్రారంభం

-స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అనిత చేతుల మీదుగా నూతన భవనాల ప్రారంభోత్సవం

-గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే మా సంకల్పం: హోంమంత్రి వంగలపూడి అనిత

-నేర నియంత్రణలో రాజీ పడొద్దు.. అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

-సుమారు రూ. 5 కోట్ల నిధులతో కార్పొరేట్ స్థాయిలో ఆధునిక మౌలిక వసతుల కల్పన





**గొలుగొండ ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో ప్రజలకు మెరుగైన, ఆధునిక సేవలను అందించే లక్ష్యంతో గొలుగొండ మరియు కృష్ణదేవిపేటలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి, జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక మౌలిక సదుపాయాల పథకం కింద ఒక్కో పోలీస్ స్టేషన్‌కు రూ. 2.5 కోట్ల నిధులను కేటాయించగా, ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ భవనాలు రూపుదిద్దుకున్నాయి. సిసిటివి కెమెరాలు, ఆధునిక కౌన్సిలింగ్ గదులు, మహిళా పోలీసులకు ప్రత్యేక విశ్రాంతి గదులు మరియు సిబ్బందికి అవసరమైన అన్ని ఆధునిక వసతులను ఈ స్టేషన్లలో కల్పించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే మా సంకల్పం” అని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి రవాణాలో పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందని ఆమె పేర్కొన్నారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జిల్లా పోలీసులు ఎస్పీ నాయకత్వంలో అద్భుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా గొలుగొండ ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కఠిన నిఘా ఉంచాలని, ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఐజీ గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ అధునాతన భవనాల వల్ల పోలీసుల పనితీరు మెరుగుపడుతుందని, తద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని తెలిపారు. జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా మాట్లాడుతూ, ఈ కొత్త భవనాలు పోలీసులకు, ప్రజలకు మధ్య ఉన్న విశ్వాసాన్ని మరింత పటిష్టం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.రమణ, అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, డీఎస్పీలు ఎం. శ్రావణి, పి.శ్రీనివాసరావు, రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ, ఎస్ఐలు పి. రామారావు, రిషికేశ్వర్‌రావు,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, అనకాపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, చిటికెల తారక వేణుగోపాల్, జనసేన ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర, గాదే శ్రీనివాసరావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పోలీస్ అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 15-04-2026

# కొత్తమల్లంపేటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

-అంబేద్కర్ ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి: తహసీల్దార్ కాకర నూకరాజు

-'భోదించు, సమీకరించు, పోరాడు' నినాదంతోనే సామాజిక అభివృద్ధి సాధ్యం





**గొలుగొండ ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని కొత్తమల్లంపేట గ్రామంలో జైభీమ్ సేన ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ కాకర నూకరాజు, చోద్యం కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ చిటికెల సాంబమూర్తి, విశాఖ స్టీల్ ప్లాంట్ క్రైమ్ ఎస్ఐ యడ్ల సాంబశివరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అతిథులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో మనం అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే బలమైన మార్గమని, అంబేద్కర్ చూపిన 'చదువు, సమీకరించు, పోరాడు' అనే సూత్రాన్ని యువత అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏయిమ్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు సరమండ వీరబాబు, ఎంపీటీసి బొడ్డు సీత, విగ్రహ దాత సూరెడ్డి ఎర్రినాయుడు, తెదేపా నాయకులు సింగంపల్లి సత్యనారాయణ, కుల పెద్ద దొండ సింహాచలం, జైభీమ్ సేన కార్యదర్శి వెంపాటి రమేష్, సంఘ సభ్యులు బొడ్డు చిరంజీవి, బోడరాపు కన్నబాబు, నెల్లూరి సాంబశివరావు, వెంపాటి నరేష్, దొండా రమేష్, వేంపాటి బాబ్జి, వేంపాటి మహేష్, దొండ అరుణ్ కుమార్, బొడ్డు సూరిబాబు, నత్తల బాబీ, కిషోర్, పండు, లోకేష్, జీవన్, అభిలాష్ తేజ, బొడ్డు అప్పారావు, పురగల జానికిరావు, వేణు, బోడరాపు వేణు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించిన ప్రత్యేక అధికారి సిడిపివో పద్మావతి

అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించిన సిడిపివో పద్మావతి





**ప్రత్తిపాడు, ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ఏలూరు, యుజె పురం,చిన్నశంకర్లపూడి ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలకు ఆయా పంచాయతీల ప్రత్యేక అధికారి,సిడిపివో పద్మావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి స్థానిక నాయకులు,గ్రామపంచాయతీ పరిపాలన అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు తమ వినతులను ప్రత్యేక అధికారికి అందించారు.ప్రత్తిపాడు మండలం యు జె పురం గ్రామ సభ నందు స్థానిక ప్రజలు గ్రామంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని,దీనివల్ల వాటర్ ట్యాంక్ నుండి మంచి నీటి సరఫరాకు ఇబ్బంది ఎదురవుతుందని తెలిపారు.ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కట్టి సుమారు 25 సంవత్సరాలు అయ్యిందని, ప్రస్తుతం వాటర్ ట్యాంక్ శిథిలావస్థ స్థితిలో ఉన్నందున ప్రత్యామ్నాయంగా నూతన వాటర్ ట్యాంక్ ను నిర్మించాలని గ్రామస్థులు ప్రత్యేక అధికారి పద్మావతికి తెలియపరిచారు.ఆయా గ్రామాలలో పలు సమస్యలపై వినతి పత్రాలను అందించారు.ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యలపై సిడిపిఓ పద్మావతి సానుకూలంగా స్పందించారు.ప్రజలు సూచించిన సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మరియు సంబంధిత ఉన్నతాధికారులు చొరవతో పూర్తి చేసే దిశగా పనిచేస్తామని తెలిపారు.అనంతరం అంగన్వాడీ అద్వర్యంలో చేపట్టిన 8వ పోషణ పక్వాడలో భాగంగా కార్యకర్తలు పోషకాహార ప్రదర్శన ద్వారా జంక్ ఫుడ్ (రంగు కవర్లలో నిల్వచేయబడిన హానికరమైన ఆహారపదార్థాలు)వినియోగించకుండా ఉండాలని, సంప్రదాయబద్ధమైన ఇంట్లో తయారుచేసిన ఆహారపదార్థాలు మన ఆరోగ్యానికి మంచిదని,అవగాహన కల్పించారు.పిల్లల్లో సమగ్రాభివృద్ధికి నవ చేతన ఆదర్శవంతమైన కథలు పాటలు ఆటలు మొదలైన అంశాలు గురించి వివరించారు.మొబైల్స్ టీవీలో స్క్రీన్ టైం చాలావరకు తగ్గించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు,గ్రామ అభివృద్ధి అధికారులు,గ్రామ పంచాయతీ సచివాలయ సిబ్బంది,అంగన్వాడి సూపర్వైజర్లు సూర్యకుమారి,వరలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి



**వెల్దుర్తి ఏప్రిల్ 14 (అఖండ భూమి) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో పాత బస్టాండ్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు నాయకంటి గిడ్డయ్య మాదిగ ఆధ్వర్యంలో పూలమాలాలతో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా నాయకంటి గిడ్డయ్య మాట్లాడుతూ సామాజిక అసమానతుల తొలగించడం కోసం కుల నిర్మూలన జరగాలని ఎన్నో పోరాట చేయడం జరిగింది. కుల నిర్మూలన అనేది అంబేద్కర్ ఆశయం ,అది కుల వ్యవస్థ రద్దు వలనే సాధ్యమవుతుందని అన్నారు . ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు మత స్వేచ్ఛ ఉంటే కేవలం దళితులకు మాత్రమే మత స్వేచ్ఛ పోతుందని ఇది ఘోరమైన వివక్షత అని అన్నారు. రాజ్యాంగ దళితులకు మత స్వేచ్ఛను కల్పిస్తే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు ఆ మత స్వేచ్ఛను అడ్డుకుంటున్నాయని అన్నారు. కావున దళితుల మత స్వేచ్ఛ మీద ఆంక్షలు విధిస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓసి బీసీ ఎస్టీ మొదలగు సామాజిక వర్గాల వారు నచ్చిన మతాన్ని పాటిస్తే వారి సామాజిక హోదా రద్దు కానప్పుడు ఒక దళితుల సామాజిక హోదా మాత్రమే రద్దు కావడం అనేది వివక్షతకు నిదర్శనం అన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి అంబేద్కర్ స్ఫూర్తికి నిలువెత్తు నిరసనగా నిలబడుతుందని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన కోసం కుల వ్యవస్థ రద్దు కోసం సామాజిక అంతరాలు తొలగింపు కోసం ఎంఆర్పిఎస్ ఉద్యమ ప్రయాణాన్ని కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మసపోగు బజార్ మాదిగ. ఉద్యోగ సంఘం నాయకులు రెడ్డి పోగు ప్రకాష్ మాదిగ. .ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జగ్గుల బజారు మాదిగ. కావూరి మోష మాదిగ. నాయకంటి సూర్యచంద్ర పశువుల దేవదానం. పసుల సిద్దయ్య. సూరి. లక్ష్మన్న.ల్యాబ్ వెంకటేష్. శివరాజ్.నాయకంటి సుమంత్ . తదితరులు పాల్గొనడం జరిగింది

# క్రషర్ మిషన్తో సంబంధం లేదు....

ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య...



**ఆలేరు ఏప్రిల్ 13.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలోని 322 సర్వే నెంబర్ లో ఉన్న క్రషర్ మిషన్ తో తనకు సంబంధం ఉంది అని వస్తున్న ఆరోపణలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య ఖండించారు. మంగళవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ అక్రమ మైనింగ్ నిర్వహించిన వెంటనే అధికారులు అరికట్టాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జిల్లా మైనింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రాజాపేట తదితర మండలాలల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్నట్టుగా ఫిర్యాదులు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నందున అధికారులు ఆయా అక్రమ మైనింగ్ జరుగుతున్న కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. అక్రమ మైనింగ్ ఎక్కడ జరిగినా, అధికారులు విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మైనింగ్ వ్యవహారాలపై కొన్ని రాజకీయ పక్షాలు సామాజిక మాధ్యమాలలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఆయన తప్పు పట్టారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల కనుసన్నల్లో జరుగుతుందనే తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం అధికార పార్టీ నాయకులపై దుష్ప్రచారానికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఆలేరు నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి ఆదరణ పొందుతున్నందునే ఓర్వలేక తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన నాయకలకు అక్రమ మైనింగ్ సంబందాలు ఉంటే తగిన ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. నిరాధార ఆరోపణలు. సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. నిరాధార ఆరోపణలకు బదులుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు....

# వెల్మకన్నెలో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు...!

ఘనంగా నివాళులర్పించిన సర్పంచ్ మరియు గ్రామస్థులు




**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ గట్టుప్పల్ మండలం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి,ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది..అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ గ్రామస్థులు పెద్ద ఎత్తున నీరాజనాలు అర్పించారు,ఉత్సాహంగా సాగిన భారీ ర్యాలీ కార్యక్రమంలో భాగంగా దళిత వాడల నుండి గ్రామ ప్రధాన చౌరస్తా వరకు నిర్వహించిన భారీ ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది.. 'జై భీమ్' నినాదాలతో వెల్మకన్నె పురవీధులు మారుమోగాయి..యువకులు, మహిళలు, వృద్ధులు సైతం ఉత్సాహంగా పాల్గొని ఈ ర్యాలీని దిగ్విజయం చేశారు..ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వెల్మకన్నె గ్రామ సర్పంచ్ రావుల స్వప్న-రవి (రమేష్) మాట్లాడుతూ.. "అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశంలోని అణగారిన వర్గాలందరికీ ఆశాజ్యోతి" అని కొనియాడారు..ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు నేడు ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను కల్పిస్తున్నాయని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు మరియు పెద్దలు పాల్గొని ప్రసంగించారు, ముఖ్య నాయకులు : వెల్మకన్నె గ్రామ సర్పంచ్ రావుల స్వప్న రవి(రమేష్),బట్టపోతుల ప్రదీప్,టేకుమట్ల శ్రీరాములు,రావుల పర్వతాలు,ఆవుల ప్రేమ్ సుందర్,బట్టబోతుల పెంటయ్య,బట్టపోతుల పరమేష్,భీమనపల్లి అచ్చయ్య,మాజీ ఎంపీటీసీ కంటే దుర్గయ్య,తదితర నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు..గ్రామంలోని మహిళలు, పురుషులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమ ప్రాముఖ్యతను చాటారు,ఈ ఉత్సవానికి ఆవుల ప్రేమ్ సుందర్ అధ్యక్షత వహించి, సమన్వయకర్తగా వ్యవహరించారు..చివరగా చల్లమల వినయ్ రెడ్డి వందన సమర్పణ (ఓట్ ఆఫ్ థ్యాంక్స్) చేస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు మరియు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు,అంబేద్కర్ ఆశయాలను గ్రామస్థులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతూ కార్యక్రమం ముగిసింది...



# నల్లగొండలో బాబాసాహెబ్ 135వ జయంతి వేడుకలు...!

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనే మనందరి లక్ష్యం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నల్లగొండ పట్టణ కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు..మంగళవారం స్థానిక డిఇఓ ఆఫీస్ సమీపంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య - శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య,మరియు మాజీ కౌన్సిలర్ అశోక్ సుందర్,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు..బాబాసాహెబ్ ఈ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు..ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య - శ్రీనివాస్ మాట్లాడుతూ.. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి బలమైన రాజ్యాంగాన్ని అందించి, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు..ఆయన బాటలో నడవడం మనందరి కర్తవ్యం" అని పేర్కొన్నారు,అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య మాట్లాడుతూ.. "అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, దేశంలోని ప్రతి పౌరుడి హక్కుల కోసం పోరాడిన యోధుడు అని తెలిపారు..విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన బాబాసాహెబ్ సందేశాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి నివాళులర్పించారు..జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ సర్కిల్ ప్రాంతమంతా మార్మోగింది...

# ఘనంగా ఎమ్మెల్యే యరపతినేని జన్మదిన వేడుకలు: పలు సేవా కార్యక్రమాలు



**మాచవరం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను పల్నాడు జిల్లా యువజన అధ్యక్షుడు జక్కుల కృష్ణ యాదవ్ నేతృత్వంలో మాచవరంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మాచవరంలోని లయోలా ప్రేమ నిలయం లో జరిగిన ఈ వేడుకల్లో జక్కుల కృష్ణ యాదవ్ స్వయంగా పర్యవేక్షించి, ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా మాచవరం ఎంపీపీ కొక్కెర అంజమ్మ పాల్గొని భారీ కేక్‌ను కట్ చేయగా, జక్కుల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో యరపతినేని శ్రీనివాసరావు పాత్రను కొనియాడడమే కాకుండా, యువ నాయకుడు జక్కుల కృష్ణ యాదవ్ ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించిన తీరును అభినందించారు. లయోలా ప్రేమ నివాసం సిస్టర్స్ కవిత మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే యరపతినేని తమ సంస్థకు అందించిన సి.సి. రోడ్లు, విద్యుత్ సౌకర్యాల గురించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనాధల ఆకలి తీర్చే వారే నాకు నిజమైన ఆత్మీయులు" అన్న ఎమ్మెల్యే పిలుపు మేరకు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల బీసీ నాయకులు యలగాల నరసింహారావు, సీనియర్ నాయకులు కుర్రా కోటయ్య, రేగులగడ్డ డీలర్ జక్కుల గోపి, నల్లమేకల వెంకటేశ్వర్లు, లయోలా సిస్టర్స్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఎల్ పురంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి



**గొలుగొండ ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏ.యల్.పురం మేజర్ పంచాయతీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని స్థానిక అంబేద్కర్ సంఘం, యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘ పెద్దలు, ఫౌండర్లు గజమాల ఆవిష్కరణ చేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా గ్రామ మాజీ సర్పంచ్ లోచల సుజాత, ఎంపీపీ గజ్జలపు మణికుమారి పాల్గొని పూలమాలలు సమర్పించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, కుల వివక్షను నిర్మూలించేందుకు విద్యే మార్గమని యువతకు సూచించారు. కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

# రాజేష్ నాయుడు అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గ టి.డి.పి సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి వద్ద 20 ఏళ్లు పి.ఏ గా పనిచేస్తూ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోయ.రాజేష్ నాయుడు అంతిమ యాత్రలో బైరెడ్డి.రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.సి.బెళగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామంలో మంగళవారం సాయంత్రం రాజేష్ నాయుడు దహన సంస్కారం జరిగింది.తనకు,తన కుటుంబానికి నాయుడు చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ వందలాది మందితో కలిసి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి అంతిమ సంస్కారంలో పాల్గొన్నారు.రాజేష్ నాయుడు కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆ కుటుంబానికి మనో ధైర్యం చెప్పారు.బైరెడ్డి వెంట మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు,రాయలసీమ విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు సీమ కృష్ణ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు





**, అల్లూరి జిల్లా ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు నల్లగొండ లో పంచాయితీ ప్రత్యేక అధికారి శివరామ్ ప్రసాద్ మరియు పంచాయితీ కార్యదర్శి అప్పారావు,గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇక్కడ నిర్వహించిన గ్రామ సభలో పీవీటీజీ గ్రామమైన బోయివటలో మంచినీటి సమస్యపై చర్చించటం మరియు పంచాయితీ పరిధిలో రైతు భరోసా రాని వారికి ఈకేవైసి చేయించాలని , వివిధ గ్రామాల్లో పప్పు ధాన్యాలు రాజ్మా చిక్కుళ్ళు పంటల సాగుపై స్పెషల్ ఆఫీసర్ సూచించారు. వేసవి కాలంలో ఉపాధి హామీ శ్రామికుల తీసుకోవాల్సిన జాగ్రతలు తెలియజేశారు.స్థానిక మండల కార్యాలయంలో తహసీల్దార్ మురళిబాబు, డి టీ కుమారస్వామి సిబ్బంది తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొయ్యూరు మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జీసిసి మాజీ చైర్మన్ టీడీపీ నాయకులు ఎంవీవీ ప్రసాద్, పలువురు నాయకులు ఇక్కడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా, సిబ్బంది అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్:- స్టాలిన్

ఘనంగా జేగురుపాడు గ్రామంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని జేగురుపాడు గ్రామ మాజీ సర్పంచ్ మరియు అడ్వకేట్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ స్టాలిన్ కొనియాడారు.





**రాజమహేంద్రవరం; ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం నాడు అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామంలో ఉన్నటువంటి అంబేద్కర్ పార్కు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలననీ, యువత స్ఫూర్తి తో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . సాయంత్రం గ్రామస్థులకు సహా పంక్తి భోజనాలు సుమారు 1500మందికి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఆకుల సుధాకర్, నాగిరెడ్డి రామక్రిష్ణ, మాజీ ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, మరెడ్డి రమేష్, కర్రి చినబాబు, నాగిరెడ్డి మోహన్, మోటుక మునియ్య, ఎ. సూర్య కుమార్, శాకా కిరణ్, మద్దుకూరి గోపి, పాలపర్తి ప్రకాష్ కుమార్ పండు, మద్దుకూరి సూరిబాబు,చికిలే కిశోర్, మాజీ వార్డు మెంబర్లు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి..





**వెల్దుర్తి ఏప్రిల్ 14(అఖండ భూమి) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు అధ్యక్షులు లింగం శ్రీనివాసులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడలలో మనమంతా నడవాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా వ్యవహరించడం మన జాతికి ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏ మధు, డి వెంకటేష్, గోపాలు, కమ్మయ్య, మాధవస్వామి, మధుబాబు, చంద్ర, వినోదు మాల సోదరులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# రాజ్యాంగ పరిరక్షణకై లౌకిక, ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలి

## అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన ఉద్యమాలు..

## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణకై లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ కృషి చేశాడని తెలిపారు. చిన్న వయసులోనే కుల వివక్షతను ఎదుర్కొన్న అంబేద్కర్ కుల వ్యవస్థ నిర్మూలన తోనే వివక్ష అంతమై ఆత్మ గౌరవంతో జీవిస్తారని అన్నారు. భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించాలని చెబితే అదే రాజ్యాంగం ద్వారా ఎన్నికై రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పరిపాలిస్తున్న పాలకులు



ప్రజల హక్కులు అవకాశాలను హరించి వేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం రాజ్యాంగ విలువలపై తీవ్రమైన దాడి జరుగుతుందని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తి అయిన ఫెడరల్ విధానం లౌకిక ప్రజాస్వామ్యం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్వతంత్ర న్యాయ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి తీసుకొచ్చి అధ్యక్ష తరహా పరిపాలన కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంస్థలు లేకుండా చేసి సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావడం తక్షణ అవసరమని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ముధం అరుణ్ కుమార్ నాయకులు దొడ్ల మోహన్, కర్రోళ్ల సత్యం, కుమ్మరి శ్రీహరి, దశరథ్,ఇంద్ర కుమార్,కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబరీ పేట గ్రామంలో మంగళవారం మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు సర్పంచ్ ఆరుట్ల కవిత అనిల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్య గౌడ్, గ్రామ సెక్రెటరీ పద్మ, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఈశ్వర్ గౌడ్, దేవేందర్, ఫిరంగి అశోక్, బుసాపురం కవిత, దేవునిపల్లి పూజిత మనోజ్, మరియు గ్రామ డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాల లు విజయ, వడ్ల లత, రాజమణి, గ్రామ ఆశ వర్కర్లు సుశీల, అంగన్వాడి టీచర్ సరిత, బాబాయ్, ఆర్మీ సోల్జర్ అరుట్ల వెంకటేష్ ,అంబేద్కర్ సంఘ సభ్యులు, యువకులు, గ్రామ యువకులు , మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## డా. బి .ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవం...!!

### పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...!!





**భువనగిరి ఏప్రిల్ 14. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ రోజు భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీలో ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్న అనంతరం ఎమ్మెల్యే గారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేసారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారు,జిల్లా అధికారులు,చైర్మన్లు,స్థానిక ప్రజాప్రతినిధులు,అన్ని పార్టీల నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...!





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగ బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని చండూరు మెయిన్ సెంటర్ లో దళిత, మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనంలో బడికిదూరంగా ఉంటూ అంటరానితనంతో పాటుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడని, అయినా మొక్కవోని ధైర్యంతో దేశంలో కాకుండా విదేశాలకు వెళ్ళి బారిష్టర్ తో పాటు ఎన్నో ఉన్నత చదువులు అభ్యసించి పట్టాలందుకున్నారని, స్వతంత్ర భారతదేశానికి మొదటి న్యాయశాఖామంత్రిగా సేవలందించారని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అతిపెద్ద లిఖిత భారత రాజ్యాంగం నిర్మాతగా దేశానికి దిక్సూచిగా సబ్బండ వర్ణాలకు సమసమానత్వం,సామాజిక న్యాయం,సమాన హక్కులు కల్పించి బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవంగా,ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అంటూ జై భీం నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు..ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నిస్వార్థంగా నిరుపేదల సేవలో తరించాలని ఆకాంక్షించారు..భావితరాల విజ్ఞానం కోసం విద్యను ప్రోత్సహించాలని, ప్రతి కుటుంబంలోని పిల్లలని ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కో ఆర్డినేటర్ అన్నెపర్తి యాదగిరి, నాయకులు ఇరిగి వెంకటేశం, కురుపాటి గణేష్, ఇరిగి ఆంజనేయులు, నల్లగంటి రమేష్, ఆకారపు యేసు, ఇరిగి చరణ్, ఇరిగి శంకర్, తరి సురేష్, ఇరిగి లక్ష్మయ్య, ఇరిగి రామకృష్ణ, కాశమల్ల అనిల్, తిప్పర్తి అశోక్, బుషిపాక విజయ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి...





**ఆలేరు ఏప్రిల్ 14. (అఖండభూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక విప్లవకారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ స్మారక విగ్రహానికి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతిపాదించిన సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ సిద్ధాంతాలు దేశ నిర్మాణానికి, పునాదికి మైలురాళ్లుగా నిలిచాయని అన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతి, సమాన అవకాశాలు కల్పించడంలో అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేశ్వర్, మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, నాయకులు కొరుటూరి నరసింహులు, బాల్రాజ్, గంగాధరి సత్తయ్య, కొరుటూరి సిద్ధులు, గంగాధరి సాయి కిరణ్, తరిగొప్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన రాష్ట్ర డిజిపి బి. శివాదర్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...!

### గుండ్రపల్లిలో అంబానీ ఆశయాల బాటలో పయనిద్దాం





**నల్లగొండ జిల్లా ప్రతినిధి చండూరు మండలం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం, గుండ్రపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు..ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది...

**గజమాలతో నివాళి – పండ్ల పంపిణీ...!**

కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని భారీ గజమాలతో సత్కరించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు..అనంతరం గ్రామంలోని పేదలకు, వృద్ధులకు మరియు చిన్నారులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు..

**అంబేద్కర్ ఆశయాలను గౌరవిద్దాం...!**

ఈ సందర్భంగా కురుపాటి గణేష్ మాట్లాడుతూ, దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు..కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని, సమానత్వ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఈ వేడుకల్లో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను,కాంగ్రెస్ నాయకులు ఎలవర్తి శ్రీను, కురుపాటి పరమేష్,ఎలవర్తి రవి, కురుపాటి రాములు, సత్తయ్య, పలువురు గ్రామ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు మరియు మహిళలు పాల్గొని అంబేద్కర్ జయంతిని విజయవంతం చేశారు...

## నల్లగొండలో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు...!

### నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు కైలాష్ నేత





**నల్లగొండ జిల్లా ప్రతినిధి నల్లగొండ జిల్లా ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత భాగ్యవిధాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు...అంబేద్కర్ కలలు గన్న సమాజాన్ని నిర్మిద్దాం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తుందని, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని కైలాష్ నేత స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంతాజ్ అలీ, ఈధ భాస్కర్, కోరే పరమేశ, పల్లె రవి తేజ, జనార్ధన్, సచిన్, శరత్, వినీత్, సన్నీ మరియు పార్టీ ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, ఆయన నామస్మరణతో పరిసరాలను హోరెత్తించారు...

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనం...!!

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం...!!







**బీబీనగర్ ఏప్రిల్ 14. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించడమే తమ ప్రధాన లక్ష్యమని భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం నెమరు గోముల గ్రామం లో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆయన ఘనంగా ఆవిష్కరించారు.

**అణగారిన వర్గాల అభ్యున్నతికే ప్రాధాన్యం:** ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ సమానత్వం, సామాజిక న్యాయం అందించేలా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేస్తుందని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమానికి, వారి హక్కుల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**యువతకు దిశా నిర్దేశం :** ముఖ్యంగా నేటి యువత అంబేద్కర్ గారు చూపిన మార్గంలో పయనిస్తూ, విద్య మరియు సేవా రంగాలలో రాణించాలని కోరారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి యువతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఆనంద డోలికల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు







**బెల్లంపల్లి ఏప్రిల్ 14(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బీమ్ రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామితో కలిసి బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, అదేవిదంగా మున్సిపల్ కార్యాలయం, కాంగ్రెస్ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, కౌన్సిలర్ లు,దళిత సంఘాల నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...1891 ఏప్రిల్ 14న జన్మించిన అంబేద్కర్ ఎన్నో సామాజిక అడ్డంకులను అధిగమించి,జ్ఞానంతో దేశాన్ని జాగృతం చేశారన్నారు. కుల వివక్షను ఎదిరించి,దేశంలోని అంటరానితనం నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు.భారతదేశ సమగ్ర, లౌకిక రాజ్యాంగాన్ని రూపొందించి,దేశ ప్రజల అందరికీ సమాన హక్కులు కల్పించారని,విద్య యొక్క గొప్పతనాన్ని నమ్మి, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మహనీయుడు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారని వారు పేర్కొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో రోడ్డు భద్రతలకు సహకరించాలని ప్రతిజ్ఞ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. రహదారి భద్రతా ప్రతిజ్ఞ నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన న్యాయమూర్తి అజయ్ కుమార్



**ఆలేరు ఏప్రిల్ 14. (అఖండభూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని న్యాయస్థానం భవనంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి అజయ్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీ ప్రసాద్ తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ దేశంలో న్యాయ శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ రచనలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు....

## తాండూర్ మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించాలి




**బెల్లంపల్లి ఏప్రిల్14(అఖండ భూమి న్యూస్):**ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా తాండూర్,తీర్యాని, రెబ్బన,బీమిని,కన్నెపల్లి మండలాలను కలిపి తాండూర్ బీసీ, లేదా జనరల్ నియోజకవర్గంగా ప్రకటించాలని,ప్రజలు కోరుకుంటున్నారు.ఈ మండలాల ఓటర్లు సుమారుగా లక్ష వరకు ఉంటారని,పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా తాండూర్ నియోజకవర్గం ఏర్పడితే ప్రజలకు కొన్ని మౌలిక వసతులు,సదుపాయాలు అందుబాటులో వుంటాయని పరిపాలన కూడా వికేంద్రికరణ జరుగుతుందని, దీనివల్ల నియోజకవర్గం మండలాలు అభివృద్ధి జరిగే అవకాశం ఉందని కొందరు ప్రజలు నాయకులు పేర్కొన్నారు.దీనికి గాను ఇప్పటికే పైన పేర్కొన్న మండల వివిధ పార్టీ నాయకులతోని,ప్రజా సంఘాలతోని మొదటి దఫా చర్చలు కూడా జరిగాయాని,ఫోన్లల్లో మంతనాలు జరిపినట్టు వినికిడి.దీనికి గాను త్వరలో ఈ మండల నాయకులు జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ)గా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకోని పోయే విదంగా కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని గుసగుసలు వినపడుతున్నాయి...

## స్టేట్ ఒలంపియాడ్ లో ప్రతిభను చాటిన లిల్లీపుట్ విద్యార్థులు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం యోగేశ్వర కాలనీలోని లిల్లీపుట్ పాఠశాల విద్యార్థులు మంగళవారం హైదరాబాదులో నిర్వహించిన ఇంటర్ స్టేట్ ఒలంపియాడ్ విజేతల కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రతిభను చాటి పాఠశాలకు గౌరవం, ప్రతిష్టను తీసుకొచ్చారని పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యా ప్రతిభ, అభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యత ప్రతిభంబిస్తుందని, తమ పాఠశాలను విద్యార్థులు ఒలంపియాడ్ స్టేట్ లెవల్లో చాలామంది సెలెక్ట్ కావడం, బహుమతులు అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# కుల అణిచివేతపై ఒకరు, నూతన సమాజ నిర్మాణం కోసం మరొకరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జార్జి రెడ్డిలకు నివాళులు అర్పించిన పిడిఎస్యు నేతలు



**ఆలేరు ఏప్రిల్ 14. (అఖండభూమి న్యూస్):** నిచ్చెన కులమెట్ల, కుల వ్యవస్థ వల్ల నలిగిపోయిన ప్రజలకు అండగా నిలిచి తన జీవితాన్ని వారి కోసం అంకితం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ నేటికీ ప్రజల హృదయాలలో చిరంజీవిగా నిలిచి ఉన్నాడని, ఉస్మానియా యూనివర్సిటీలో బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్మించి, యూనివర్సిటీలో అమ్మాయిలపై మతోన్మాద మూకలు విచ్చలవిడిగా ర్యాగింగ్ తో పెట్రేగి పోయిన అరాచకులపై బిగిసి పిడికిలెత్తి విద్యార్థులకు అండగా, మార్గదర్శకంగా నిలిచిన జార్జి రెడ్డిల అసమాన త్యాగాలను, ఆశయాలను నేటి విద్యార్థి, యువజనులు ఆచరించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ ఉదయ్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్టీ వసతి గృహం భావనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి, జార్జి రెడ్డి 54వ వర్ధంతి కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజల మధ్యన అసమాన తల తిలగాలని ఆకాంక్షించిన అంబేద్కర్, జార్జి రెడ్డి మార్గదర్శకులని కొనియాడారు. నేటి సమాజంలో సమానత్వం కోసం, అణచివేతకు గురవుతున్న వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుల స్మరణ అనేది భవిష్యత్తు తరాలకు తరగని గని లాంటిదని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యావంతుడై జ్ఞానమే ఆ విధంగా ఈ దేశంలోని సామాజిక అసమాధులపై చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిదని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు అన్న ఆయన తెలుగు నేటికీ కోట్లాదిమందికి స్ఫూర్తినిస్తుందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఒక వర్గానికి పరిమితం కాకుండా, యావత్తు భారత జాతికి సందేశం అని అన్నారు. భారతీయులు గర్వించదగ్గ మేధావి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడిగా ఆయన కీర్తి గడిచారని తెలిపారు. విద్యార్థి లోకంలో విప్లవాత్మక మార్పుల కోసం, సామాజిక న్యాయం కోసం ప్రాణాలర్పించిన చైతన్య కిరణం జార్జిరెడ్డి అని అన్నారు. ఆయన పోరాటపర్మను గుర్తు చేసుకుంటూ నేటి విద్యార్థులు విద్యావ్యవస్థలో చోటు చేసుకున్న మతతత్వ భావజాలానికి వ్యతిరేకంగా, శాస్త్రీయ దృక్పథం పలవర్చుకొని, విద్యార్థి సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. రైతు కూలీల శ్రమను గుర్తిస్తూ వారి పట్ల గౌరవంతో, వారి సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లేదు కదా అన్యాయాలను ఎదిరించి, విద్యార్థి ఉద్యమాలకు దశా దిశా నిర్దేశం చేసిన అరుదైన నాయకులు జాజిరెడ్డి అని కొనియాడారు. 25 ఏళ్ల వయసులోనే ఆయన చేసిన సాహసొపికమైన పోరాటం నేటి యువతలో నిత్యం స్ఫూర్తిని నింపుతోందని అన్నారు. చదువుతోపాటు సమాజం పట్ల సమాజం పట్ల గౌరవంగా ఉండాలని, చైతన్య పరచిన జార్జిరెడ్డి గొప్ప ప్రగతిశీల మేధావి అని అన్నారు. అన్యాయం ఎక్కడ జరిగిన నిలదీయాలని జాజిరెడ్డి తన జీవితకాలంలో నిరూపించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇది ఇద్దరు మహనీయుల ఆశయాలు స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయమని అంబేద్కర్ వేసిన రాజ్యాంగ బాటలో నడుస్తూ, చార్జి రెడ్డి ప్రదర్శించిన తెగును ఆదర్శంగా తీసుకొని సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి స్ఫూర్తితో నేటితరం విద్యార్థి, యువత సామాజిక సమస్యలపై స్పందించి, వివక్ష లేని సమాజం కోసం నడుం బిగించాలని అన్నారు. ఆ మహనీయుల త్యాగాలను స్మరిస్తూ, కలలుగన్న సమసమాజ స్థాపన మన అందరి లక్ష్యం కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు, పి వై ఎల్ నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, కుమారస్వామి, పాకాల నరేష్, కళ్లెపు నిశాంత్, సౌమ్య, దీపిక, దివ్య, మధు, శిరీష, భార్గవి, భవాని, నవ్య, సత్య, తేజు, తదితరులు పాల్గొన్నారు....

## అంగరంగ వైభవంగా డా.బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**బెల్లంపల్లి ఏప్రిల్ 14(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యుడు రేనుగుంట్ల ప్రవీణ్ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేకే కట్ చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ...భారత దేశంలో అన్ని మతాలకు మతాలకు ఒక్కొక్క గ్రంథం ఉందన్నారు.ముస్లింలకు ఖురాన్, క్రైస్తవులకు బైబుల్,హిందువులకు భగవత్ గీత అన్నారు.కానీ భారత దేశంలో ఉన్న పౌరులందరికి ఒకే ఒక్క గ్రంథం భారత రాజ్యాంగమన్నారు. భారతదేశంలో ఉన్న ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారంటే అది కేవలం రాజ్యాంగం వాళ్ళనే అని గుర్తుచేశారు. అంబేద్కర్ ను కొంతమంది దళిత సంఘాల వ్యక్తిగా చిత్రికరించడం జారిగిందన్నారు.అంబేద్కర్ ఒక్క దళితులకోసమే కాదని,భారత దేశం లోని ప్రజలందరికోసం పోరాడిన సందర్భం అన్నారు.అలాగే కార్మిక చట్టాన్ని తీసుకురావడంలో కూడా ముఖ్య పాత్ర పోసించాడని వివరించారు.అనంతరం పోలీస్ వారి ఆధ్వర్యంలో రోడ్డు నిబంధనల కోసం బండి నడిపేటప్పుడు ఎల్మెట్,రోడ్డు డాటటప్పుడు ఎలా ఉండాలి డ్రవింగ్ చేసేటప్పిడు సెల్ మాట్లాడటంపై అవగానా కోసం మాట్లాడారు.అనంతరం ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా తుగ్గలిలో సేవా స్పూర్తి చాటిన వైద్య సిబ్బంది



**తుగ్గలి ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి సీనియర్ జర్నలిస్ట్ ఎం. శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరి జీవితంలో మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాముఖ్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించి రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సేవా భావాన్ని చాటుతూ రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించారు. అంబేద్కర్ జయంతిని కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందదాయకమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాగలింగన్న, ఫార్మాసిస్టు రమేష్, అశోక్ వర్ధన్, అంజి, రమేష్, రాము, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం బస్టాండ్ వద్ద జిల్లా స్థాయి డా బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద నగర పాలక సంస్థ కార్యాలయ ఎదురుగా డా బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.. భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి , ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎస్పీ డి నరసింహ కిశోర్, మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్: జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

విద్యా తపస్వి అంబేద్కర్: కమిషనర్ రాహుల్ మీనా

బిఆర్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికే ఆదర్శనీయులు: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్: ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి


భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం గోకవరం బస్టాండ్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి.నరసింహ కిషోర్, నగర కమిషనర్ రాహుల్ మీనా, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆ మహనీయునికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాజమహేంద్రవరం పర్యటన సమయంలో డా.బిఆర్ అంబేద్కర్ ఇచ్చిన అద్భుత ప్రసంగాన్ని గుర్తుచేసుకున్నారు. చదువు ద్వారానే వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదగగలడని విశ్వసించిన బిఆర్ అంబేద్కర్ జీవితాంతం విద్యను ఆయుధంగా ఉపయోగించారన్నారు. రోజుకు 18 గంటలు చదివే కృషి, కొలంబియా విశ్వవిద్యాలయం వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో విద్యాభ్యాసం ఆయన అంకితభావాన్ని తెలియజేస్తాయన్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదని.. సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే విలువలను సమాజంలో స్థాపించేందుకు జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కీర్తించారు. ఆ మహనీయుడిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరు విద్యావంతులై.. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎస్పీ డి.నరసింహ కిషోర్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ డా.బిఆర్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించారన్నారు. ముఖ్యంగా నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. నేటి సమాజంలో సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని సాధించాలంటే విద్యే ప్రధాన సాధనమనే సత్యాన్ని అంబేద్కర్ చాలా చిన్న వయస్సులోనే గ్రహించారన్నారు. ఆయన ఒక విద్యా తపస్వి అని.. విదేశీ విశ్వవిద్యాలయాలలో అర్థశాస్త్రంలో పరిశోధనలు చేసి డాక్టరేట్ డిగ్రీ పొందిన తొలి భారతీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. విద్య మానవులను సమున్నతులను చేస్తుందని.. సమాజంలో మార్పులు, ప్రగతికి దారులు వేస్తుందని ఆయన బలంగా విశ్వసించారన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించే ఎవరికైనా అంబేద్కర్ జీవితం ఒక స్ఫూర్తి అని కమిషనర్ అన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాణకర్త డా. బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదువుకొని ఆయన భావజాలాన్ని అర్థం చేసుకోవాలన్నారు. స్త్రీ విద్య మొదలుకుని అనేక సంస్కరణలకు ఆనాడే ఆయన పునాదులు వేశారన్నారు. ప్రపంచదేశాలు భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాయంటే అంబేద్కర్ రాజ్యాంగ రచనా నైపుణ్యం ఎంతటిదో అర్థమవుతుందన్నారు. మానవాళి ఉన్నంత వరకు ఆ మహనీయుడిని స్మరించుకూనే ఉంటామని.. అంబేద్కర్ భావజాలాన్ని సమాజంలోకి మరింత బలంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత నేటితరమైన మనపైన ఉందన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ.. బడుగు, బలహీన మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆ మహనీయుడు చేసిన సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించడానికి కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని మాట్లాడారు. కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ సందీప్, ఆర్డీవో ఆర్ శివ రాముడు, కోరుకొండ చిరంజీవ, తాళ్ళూరు బాబు రాజేంద్ర ప్రసాద్, జార్జి ఆంటోనీ, మున్సిపల్ ఉద్యోగులు, వివిధ సంఘాల , ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల కోసం కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**మాచవరం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** పేద బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిషలు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్కరేనని సీనియర్ టిడిపి నాయకులు కొల్లి కృష్ణమూర్తి అన్నారు. మాచవరం బస్టాండ్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ నాయకులు శౌరి బాబు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు పేదవాళ్లకు కూడా బడుగు బలహీన వర్గాలకు కూడా ఉద్యోగాలు వస్తున్నాయన్నారు అటువంటి వ్యక్తి ఆశయాలకు అనుగుణంగా నేటి యువత కూడా పనిచేయరన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పసుపులేటి పూర్ణయ్య మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు కుర్ర కోటయ్య రామయ్య కొత్త రాజేశ్వరరావు శ్రీనివాసరావు చిట్టిప్రోలు నరసింహారావు లకు వరకు వెంకటేశ్వర్లు కుర్ర కోటయ్య మోహిద్దీన్ ఎస్టి నాయకులు కావాటి కోటేశ్వరరావు పలు గ్రామాల టిడిపి నాయకులు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పుల్లల చెరువు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి



**పుల్లల చెరువు ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల కేంద్రంలోని మంగళవారం రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముందుగా పుల్లల చెరువు సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పోట్ల గోవిందు ,ఎస్సై సాంబశివరావు , పయ్యావుల ప్రసాద్ , మేడికొండ లక్ష్మణ్, ఉప్పల హనుమంతు,పల్లపాటి బాధరయ్యా, ఆర్మీ బుజ్జి, కేసనపల్లి బక్కయ్య, పెద్దేటి వెంగయ్య, కాయ కోకుల విదియమ్మ, బడిపాటి ఓబులు, ౦ఎ .భాషా , బిజెపి నాయకుడు మల్లికార్జున, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లల చెరువు మండల టిడిపి అధ్యక్షుడు పొట్ల గోవింద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావని ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఉత్సవాలుగా జరుపుకుంటారు అని ఇటువంటి పండుగ ఎక్కడా లేదు అని అన్నారు .రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంలో మనందరం ముందుకు సాగాలని కొనియాడారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన క్యామ



**ఆలేరు ఏప్రిల్ 14.(అఖండభూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని శేరిగూడ గ్రామంలో, ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాలకు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కాంప్లెక్స్ ప్రారంభం



**వెల్దుర్తి ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** ముందుగా స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలవేశారు. మండల కేంద్రంలోని సహకార సంఘం సొసైటీ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు, సొసైటీ చైర్మన్ రమాకాంత్ రెడ్డి, చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంతోనే ప్రతి కార్యక్రమం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్ర్లీ జ్ఞానేశ్వర్ గౌడ్ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ సీనియర్ నాయకులు కాంటారెడ్డి పుల్లగుమ్మి వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్ బంధ మహీధర్ రెడ్డి, రత్నపల్లె ఆనంద్, రామళ్లకోట రామకృష్ణ ఆచారి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**ఆలేరు ఏప్రిల్ 14.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 135వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసే, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, యాట శివ, బీజని కళ్యాణి మధు, నాయకులు ఆడెపు బాలస్వామి, మాదాని ఫిలిప్స్, పాశికంటి శ్రీనివాస్, బేతి రాములు, జింకల రామకృష్ణ యాదవ్, గిరిరాజు వెంకటయ్య, ఎండి ఫయాజ్, సీసా సత్తయ్య గౌడ్, టింకు, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు, సామాజిక సంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొండాపురం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అరటి పండ్లు పంపిణీ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు..వక్తలు తెలిపారు అంబేద్కర్ భారతదేశానికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను అందించిన మహోన్నత వ్యక్తి అని..ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులు, అవకాశాలు కల్పించే గొప్ప పత్రం అని పేర్కొన్నారు..అంబేద్కర్ ఆలోచనలు సమాజంలో ఇంకా ప్రస్తుత కాలానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ మేధావులు ,యువకులు,విద్యావంతులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**బెల్లంపల్లి ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** (భారతరత్న,డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని, బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, అనంతరం ఎంపీ వంశీకృష్ణ కు పట్టణంలోని స్మశాన వాటిక అభివృద్ధి, డంపింగ్ యార్డ్ అభివృద్ధి,పట్టణంలో చేపట్టాల్సిన మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తెలిపి, అభివృద్ధికి సంబంధించి ఎంపీ లాడ్స్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎంపీ వంశీకృష్ణ,ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామితో చర్చించి అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు...

## భక్తిశ్రద్ధలతో ముగిసిన అన్నప్రసాద వితరణ...!

దాత యత్తపు మధుసూదన్ రావుకు వెల్లువెత్తిన ప్రశంసలు






**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 14 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని స్థానిక చండూరు పట్టణంలోని,ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించబడింది..స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన వందలాది మంది భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు..ముఖ్య దాత యత్తపు మధుసూదన్ రావు ఈ బృహత్తర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు ఏఐవిఎ ఎగ్జిక్యూటివ్ సభ్యులు యత్తపు మధుసూదన్ రావు దాతగా వ్యవహరించి, తన ఉదారతను చాటుకున్నారు..ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే మధుసూదన్ రావు,అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు అందరికీ కలగాలని ఆకాంక్షిస్తూ ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు...ప్రత్యేక కృతజ్ఞతలు కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ యత్తపు మధుసూదన్ రావు (మదన్న) తరపున పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం..”సేవయే పరమావధిగా భావించి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను...పురోహితులు ఓ గురుస్వాములు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పినందుకు..సోషల్ మీడియా సహకారం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి, ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందిస్తూ ప్రచారం కల్పించిన “చండూరు వాలా” ఇన్ స్టాగ్రామ్ పేజీ నిర్వాహకులకు మదన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...